నవతెలంగాణ

మెదక్

1

శనివారం | 26 అక్టోబర్ 2024 | www.navatelangana.com

కేజీబీవీని తనిఖీ చేసిన జిల్లా సంక్షేమ అధికారి



నవతెలంగాణ-ఝరాసంగం

విద్యార్థులకు మెనూ ప్రకారం ఆరోగ్యకరమైన భోజనం అందించడంతో పాటు.. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా సంక్షేమ, ఝరాసంగం మండల ప్రత్యేక అధికారి లలితకుమారి పాఠశాల స్పెషల్ ఆఫీసర్‌కు ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, వసతి గృహాలు, అంగన్‌వాడి సెంటర్లను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల వసతిగృహాల్లో రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై నేరుగా అడిగి తెలుసుకున్నారు. అన ంతరం అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరును పెంచాల ని పిల్లలకు పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం ఇవ్వాలని సూచించారు. మండలాభివృద్ధి అధికారి సుధాకర్, జహీరాబాద్ ప్రాజెక్టు అధికారి అంజమ్మ, పర్యవేక్షకులు అనితకుమారి, రాధమ్మ, కార్యదర్శి సరస్వతి ఉన్నారు.

తెల్లాపూర్‌లో ఆరుం24 హెూటల్

ప్రారంభించిన ప్రముఖ చెఫ్ సంజయ్ తుమ్మా



నవతెలంగాణ-రామచంద్రాపురం

కుటుంబ సభ్యులకు మంచి భోజనం అందించే ఆరుం24 హెూటల్ ను తెల్లాపూర్‌లో శుక్రవారం ప్రముఖ చెఫ్ సంజయ్ తుమ్మా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ స్వచ్ఛమైన, నాణ్యమైన, రుచికరమైన వంటకాలు కుటుంబ సభ్యులతో సేవించేందుకుగాను తెల్లాపూర్ ప్రాంతంలో ఆరుం24 పేరుతో హెూటల్ ను నెలకొల్పడం జరిగిందన్నారు. మంచి రుచికరమైన భోజనం అందిస్తే వ్యాపారం అదే ముందుకు సాగుతుందని అన్నారు. హెూటల్ యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెఫ్ విక్రమ్ సింహ, చెఫ్ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సిద్దాపూర్ హత్య కేసును చేధించిన పోలీసులు


పాత కక్షలతోనే దాడి.. వివరాలు వెల్లడించిన సీఐ మహేష్ గౌడ్



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్‌కాలనీలో మూడ్రోజుల క్రితం జరిగిన అనిల్‌రాజ్(32) హత్య కేసును పోలీసులు చేధించారు. నిందితులను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సీఐ మహేష్‌గౌడ్ వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు అనిల్‌రాజ్, అతని సోదరుడు శ్రీకాంత్ రాజ్ వల్లే తన తల్లి చనిపోయిందని అజయ్ రాజ్ అనే యువకుడు పగ పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే తంబ్య రాజేష్ అనే వ్యక్తి సాయంతో అనిల్‌రాజ్‌ను హత్య చేయడానికి ప్రణాళిక వేశాడు. ఈ క్రమంలోనే ఈనెల 20వ తారీఖున పేటాక ఆడుదామని అనిల్‌రాజ్‌ను సిద్దాపూర్ కాలనీలో గల ప్రభుత్వ నర్సరీలో గల రేకుల షెడ్డులోకి నిందితులు అజయ్‌రాజ్, రాజేష్‌లు తీసుకెళ్లారు. పేకాట ఆడిన తర్వాత అజయ్ తనతో తెచ్చుకున్న కత్తితో అనిల్‌రాజ్‌పై దాడి చేసి 11సార్లు పొడిచాడు. ఇందుకు రాజేష్ కూడా సహకరించాడు. ఈ కేసులో నిందిలిద్దరిని అదుపులోకి తీసుకున్నామని.. రిమాండ్‌కు తరలిస్తున్నటుట సీఐ చెప్పారు. ఈ కేసు చేధనలో ముఖ్యపాత్ర పోషించిన సదాశివపేట పోలీస్ స్టేషన్ స్పెషల్ టీం,హెడ్ కానిస్టేబుల్ ఎండి జావిద్ అబ్దుల్, కానిస్టేబుల్ బి.వెంకటేశం, హెూంగార్డ్ వీరేశం, రమేష్‌లను సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సంగారెడ్డి అభినంది అభినందించారన్నారు.

నేడు సీపీఐ(ఎం)మహాసభల సన్నాహక సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి : ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహా సభలు జరగనున్నాయని.. ఈ మహాసభలను జయప్రదం చేయాలని సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్‌లో నేటి ఉదయం 10:30 గంటలకు ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్టు పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు పాల్గొంటున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల, ఏరియా కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

తాగునీటి శుద్ధిపై అవగాహన



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రంలోని రైతువేదికలో ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా సహాయకులకు శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. శుక్రవారం జరిగిన శిక్షణా తరగతుల్లో గోవింద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి సహాయకులు నీటి శుద్ధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మిషన్ భగీరథ సంపుల నుంచి విడుదలయ్యే నీటిని గ్రామంలోని ట్యాంకుల్లోకి నింపిన తర్వాత.. ప్రజలకు పంపించే సమయంలో నీటి రంగు, రుచిని పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడిన ఎనిమిది మంది పై కేసు



నవతెలంగాణ-మునిపల్లి

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బోడిషట్‌పల్లి గ్రామంలో గల పొట్టిగారి శ్రీకాంత్ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో.. కొండాపూర్ సీఐ చంద్రయ్య ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.48.380 నగదు,మూడు బైకులు,ఎనిమిది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. యువత పేకాట, క్రికెట్ ఐపీఎల్ బెట్టింగ్, ఆన్లైన్ గేమ్ ఆడుతూ.. యువత భవిష్యత్తు జీవితాలను పాడు చేసుకోవద్దని ఎస్ఐ సూచించారు. పేకాటవల్ల ఆర్థికంగా నష్టపోతారన్నారు. గ్రామాల్లో బెట్టింగ్,పేకాటలకు పాల్పడితే.. వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.


గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మునిపల్లి

గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని.. చనిపోయిన గ్రామపంచాయతీ వర్కర్లకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యాలయ సూపరింటెండెంట్ రామలింగంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పంచాయతీ వర్కర్లకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని జీవో తెచ్చినప్పటికీ.. మండలంలోని పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో ఇన్సూరెన్స్ చేయలేదన్నారు. దాంతో మల్లికార్జునపల్లి బేకరీ అశోక్, ఖమ్మంపల్లి రాములు, ఐదులాపూర్ కృష్ణ ఇటీవలే మృతి చెందినప్పటికీ.. వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదన్నారు. కాబటిట నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శులపై వెంటనే చర్య తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సాయం చేయాలన్నారు. అలాగే పంచాయతీ వర్కర్లకు మల్టీపర్పస్ విధానం రద్దుచేసి అందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. డ్రెస్సు ఝాజు, షూ, టార్చ్‌లైట్, బెల్లం కొబ్బరి నూనె తదితర వస్తువులను ఇవ్వాలన్నారు. లేని పక్షంలో వచ్చేనెల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇమానియిల్, రవి విట్టల్ గౌడ్, బిక్షపతి, దశరథ్ శ్రీను,కమలయ్య, లక్ష్మి సుశీల, చంద్రకళ , చంద్రమ్మ, బాబు, ప్రభాకర్ శివకుమార్, కిష్టయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పేదలను పావులుగా వాడుకుంటున్న బడా నేత



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామ లింగారెడ్డిపల్లిలోని 14 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది బడా రాజకీయ నాయకులు ఆక్రమించారని గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ పూర్వకాలం నుంచి అట్టి భూమిని గ్రామ అవసరాల కోసం వాడుకుంటున్నామన్నారు. కానీ కొంతమంది నాయకులు ఆ భూమిని ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారన్నారు. అయితే ఈ భూమిలో కొంతమంది పేద ప్రజలకు పూర్వకాలమే ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించిందని తెలిపారు. వాటిలో నిరుపేదలు ఇండ్లు కట్టుకొని జీవిస్తున్నారన్నారు. కానీ కొంతమంది బడా నాయకులు ఈ నిరుపేదలను అడ్డుగా పెట్టుకొని, ఎకరాలకు ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారని తెలిపారు. చివరికి పేదలను ముందు పెట్టి ఆ ప్రభుత్వ భూమికి దారి కూడా లేకుండా చేశారని తెలిపారు. ఈ విషయమై ఎమ్మార్వోకి ఫిర్యాదు చేశామని గ్రామస్తులు తెలిపారు.

స్పందించిన రెవెన్యూ అధికారులు

ఈ ఘటనపై స్పందించిన రెవెన్యూ అధికారులు త్వరలోనే సర్వే నిర్వహిస్తామని, ఇందులో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కూడా కేటాయిస్తామనానరు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి వ్యవసాయ పొలాలుగా మార్చిన వారు ఎవరో తెలుసుకొని, చట్ట పరంగా చర్యలు తీసుకుని భూమిని స్వాధీనం చేసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

సీపీఐఎం రాష్ట్ర మహాసభలకు.. సన్నద్ధం

- నేడు ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం
- ఎర్రజెండాలు, తోరణాలతో అలంకరణ
- ఎరుపు మయంతో ముస్తాబైన మీటింగ్ హాల్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలిరానున్న సీపీఐఎం శ్రేణులు
- సంగారెడ్డి గడ్డలో తొలిసారి రాష్ట్ర మహాసభలు

: గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి గడ్డపై సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల నిర్వహణ కోసం ఆ పార్టీ సన్నద్ధమైంది. పార్టీ రాష్ట్ర కమిటీలో మహాసభల తేదీలు ఖరారవ్వడంతో ఏర్పాట్ల కోసం శనివారం సంగారెడ్డి పట్టణంలో ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం జరగనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎప్పుడూ సీపీఐఎం రాష్ట్ర మహాసభలు ఉమ్మడి మెదక్ జిల్లాలో జరగలేదు. తొలిసారిగా మెతుకు సీమ సంగారెడ్డి ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమైంది. ప్రజాతంత్ర, వామపక్ష బావజాలం బలంగా ఉన్న సంగారెడ్డి జిల్లాలో సీపీఐఎం రాష్ట్ర మహాసభల నిర్వహణ కోసం ఏర్పాట్లు షురూ అయ్యాయి. ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

సంగారెడ్డి గడ్డపై సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల నిర్వహణ కోసం ఆ పార్టీ సన్నద్ధమైంది. పార్టీ రాష్ట్ర కమిటీలో మహాసభల తేదీలు ఖరారవ్వడంతో ఏర్పాట్ల కోసం శనివారం సంగారెడ్డి పట్టణంలో ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం జరగనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎప్పుడూ సీపీఐఎం రాష్ట్ర మహాసభలు ఉమ్మడి మెదక్ జిల్లాలో జరగలేదు. తొలిసారిగా మెతుకు సీమ సంగారెడ్డి ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమైంది. ప్రజాతంత్ర, వామపక్ష బావజాలం బలంగా ఉన్న సంగారెడ్డి జిల్లాలో సీపీఐఎం రాష్ట్ర మహాసభల నిర్వహణ కోసం ఏర్పాట్లు షురూ అయ్యాయి. ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

ముస్తాబైన మీటింగ్ హాల్

రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాట్ల కోసం ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకునేందుకు నిర్వహించే సన్నాహక సమావేశం కోసం మీటింగ్ హాల్(పీఎస్ఆర్ గార్డెన్) ఎర్రజెండాలు, తోరణాలతో అలంకరించబడి ఎరుపు మయంగా మారింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి సంగారెడ్డి జిల్లాతో పాటు పక్కనే ఉన్న మెదక్, సిద్దిపేట జిల్లాల నుంచి కూడా పార్టీ నాయకులు, సభ్యులు, శ్రేణులు హాజరుకానున్నారు. సమావేశ ప్రాంతంలో పాటు చౌరస్తా ఏరియాలో సీపీఐఎం జెండాలు, తోరణాలతో అలంకరించారు. పీఎస్ఆర్ గార్డెన్ ఏరియా అంతా ఎర్రజెండాలు, తోరణాలతో అరుణమయంగా మారింది. రాష్ట్ర మహాసభల నిర్వహణలో తొలి ఘట్టమైన ఆహ్వాన సంఘ: సన్నాహక సమావేశానికి ఆ పార్టీ జిల్లా, ఏరియా, మండల కమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

ఆహ్వాన సంఘం ఎన్నికతో ఏర్పాట్ల ప్రక్రియ షురూ

సీపీఐఎం రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 25 నుంచి 28 తేదీల వరకు సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ పంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘాన్ని సన్నాహక సమావేశంలో ఎన్నుకుంటారు. ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో మహాసభల నిర్వహణ పనులు జరుగుతాయి. తొలిసారి రాష్ట్ర స్థాయి మహాసభలు నిర్వహిస్తున్నందున అత్యంత సవాల్‌గా తీసుకున్న సంగారెడ్డి సీపీఐఎం జిల్లా కమిటీ భారీ ఎత్తున ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. మహాసభలు నిర్వహించే హాల్, బహిరంగ సభ, ప్రతినిధుల సభ, అతిథులు, ప్రతినిధులకు వసతి, భోజనాలకు సంబంధించిన ఏర్పాట్లు ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఇప్పటికే మహాసభల ప్రచారం కోసం బ్రోచర్, కరపత్రం వేసి ప్రచారం చేస్తున్నారు. ఆహ్వాన సంఘం ఏర్పడిన తర్వాత వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలు, ఏర్పాట్లు చకచకా జరిగిపోనున్నాయి.

రాష్ట్ర మహాసభల నిర్వహణ తొలిసారి

: గొల్లపల్లి జయరాజు, సీపీఐఎం జిల్లా కార్యదర్శి



పార్టీ రాష్ట్ర మహాసభల్ని నిర్వహించడం తొలిసారి అయినా విజయవంతంగా జరిపేందుకు కృషి చేస్తామని సీపీఐఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు. రాష్ట్ర మహాసభలు జరిపే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. సంగారెడ్డి జిల్లా ఉద్యమానికి రాష్ట్ర మహాసభలు ఎంతో దోహదపడతాయన్నారు. పార్టీ, ప్రజా సంఘాలు సమన్వయంతో కష్టపడి రాష్ట్ర మహాసభల్ని జయప్రదంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో కార్మిక వర్గం, రైతాంగం, వ్యవసాయ కూలీలు, మహిళలు, దళితులు, యువకులు, విద్యార్థులు, వృత్తిదారులు, పేదల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం అనేక సమరశీల పోరాటాలు నడిపిన అనుభవముందన్నారు. పార్టీ బలగమంతా మూడు నెళ్ల పాటు రాష్ట్ర మహాసభలు నిర్వాహణ ఏర్పాట్లలో ఉండాలని కోరారు. సన్నాహక సమావేశానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల, ఏరియా కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కోరిన మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసే క్రికెట్ క్రీడాకారుల జట్టులో అక్రమాలు చోటు చేసుకుంటు న్నాయని, పారదర్శకతతో ఎంపిక జరిగేలా చూడాలని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సభ్యులు పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాజేంద రెడ్డి గత 25 ఏండ్లుగా ఏకచత్రాధిపత్యం వహిస్తూ తనకు నచ్చిన వారిని జట్టుకు ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా జట్టు ఎంపిక చేసే సమయంలో ఆయా నియోజకవర్గ పరిధిలోని క్రికెట్ క్లబ్‌లను సంప్రదించడం లేదన్నారు. క్రీడాకారులకు సైతం సమాచారం అందించకుండా జట్టు ఎంపిక నిర్వహిస్తూ నిజమైన క్రీడాకారులకు అన్యాయం చేస్తున్నారన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ద్వారా జిల్లా అసోసియేషన్‌కు మంజూరయ్యే నిధుల ఖర్చులో సైతం అవకతవకలకు పాల్పడుతున్నారన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం నుండి ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ జట్టుకు ప్రతిభ కలిగిన క్రీడాకారులను సైతం ఎంపిక చేయడం లేదన్నారు. కాగా ఈ విషయమై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్‌మోహన్‌రావుతో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

పీఆర్టీయూ భవనానికి నిధులు కేటాయించాలి

మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసిన ఆ సంఘం నాయకులు



నవతెలంగాణ-జోగిపేట

పీఆర్టీయూ టీఎస్ సంగారెడ్డి జిల్లా శాఖ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోరారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో సంఘం రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఏ. మాణయ్య, ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభు, గౌరవ అధ్యక్షులు తులసి రామ్ రాథోడ్ ఆధ్వర్యంలో మరాద్యపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్ పక్కన తెలంగాణ ప్రభుత్వం తమ సంఘానికి 04 గుంటల స్థలం కేటాయించిందని.. అయితే భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దేవి సింగ్, మన్మథ కిషోర్, కె.సురేందర్, కిఫాయత్ అలీ, నర్సయ్య, ఉదయ్ కుమార్ రాష్ట్ర పూర్వ అసోసియేట్ అధ్యక్షులు టి.మధుసూదన్, పట్నం సురేందర్, మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర,జిల్లా, మండలబాధ్యులు ఎస్. నరోత్తమ్ కుమార్, జనార్దన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛమైన నీటిని అందించాలి

- జోగిపేటలో మిషన్ భగీరథ మంచినీటి సహాయకులకు శిక్షణ
- జిల్లా మిషన్ భగీరథ (ఇన్ ఫ్రా) ఈఈ షేక్ ఫాషా



నవతెలంగాణ-జోగిపేట

గ్రామాల్లో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సహాయకులు స్వచ్ఛమైన నీరు అందించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని.. సహాయకులకు గుర్తింపు కూడా వస్తుందని సంగారెడ్డి జిల్లా మిషన్ భగీరథ (ఇన్ ఫ్రా) ఈఈ షేక్ ఫాషా అన్నారు. జోగిపేట సబ్ డివిజన్ పరిధిలోని మిషన్ భగీరథ గ్రామాల మంచినీటి సహాయకులకు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాటాడారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందన్నారు. నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలన్నారు. మంచినీటి ట్యాంకుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. నాలుగు రోజులపాటు వివిధ పనులపై శిక్షణ ఉంటుందని, ప్రతి ఒక్కరూ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల శాఖ జోగిపేట సబ్ డివిజన్ డిప్యూటీ ఈఈ ఎం శేషగిరిరావు, జోగిపేట ఏఈ లక్ష్మీపార్వతి, ఏఈ లక్ష్మీ ప్రసాద్, గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- రక్తదాతలను ప్రశంసించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు



నవతెలంగాణ-పటాన్‌చెరు

రక్తదానం ప్రాణదానంతో సమానమని.. ప్రతీ విద్యార్థి చేసే రక్తదానం ఆపదలో ఉన్న మరోకరికి ఉపయోగపడుతుందని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), చరైవేతి విద్యార్థి విభాగాలు శుక్రవారం సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ట్రస్టు సౌజన్యంతో 'రక్తదానం చేయండి, జీవితాన్ని దానం చేయండి' అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నిర్వహించడంలో విద్యార్థుల అంకితభావాన్ని ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు ప్రశంసించారు. ఇలాంటి మానవతా ప్రయత్నాల్లో నిరంతరం పాల్గొనాలని ప్రోత్సహించారు. రక్తదానం విలువను నొక్కి చెబుతూ ఇందులో స్వచ్ఛందంగా పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలిపారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ.. రక్తదానం విశిష్టత, తద్వారా దాత, గ్రహీతలు ఇద్దరికీ ఒనగూరే ప్రయోజనాల గురించి వివరించారు. దాతలకు ఎన్ఎస్ఎస్ సమన్వ యకర్తలు, విద్యార్థి నాయకులతో కలిసి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ శిబిరంలో 300 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించినట్టు ఎన్టీఆర్ ట్రస్టు వైద్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ శైలజ, అడ్మినిస్ట్రేషన్ హెడ్ మాధవి తెలియజేశారు. రక్తదానాన్ని 'జీవిత బహుమతి'గా వారు అభివర్ణిస్తూ, ప్రతి దానం వివిధ వైద్య పరిస్థితులకు చికిత్స చేయడానికి ఎర్ర రక్తకణాలు, ప్లేట్‌-లెట్లు, ప్లాస్మాను అందించడం ద్వారా చాలామంది జీవితాలను కాపాడవచ్చని చెప్పారు.

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రూ.6500 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ అందోల్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఒక్క రోజు ఫీజు దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిథి మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు విద్యాసాగర్ హాజరై విద్యార్థి సంఘాల నాయకులకు పూల మాలవేసి ప్రారంభించారు. అనంతరం విద్యాసాగర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి జీవితాలతో ఆటలాడుతున్నదన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మహేష్ మాట్లాడుతూ.. జిల్లాలో అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు గత మూడేండ్ల నుంచి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్ బిల్లులు రాకపోవడంతో.. కాలేజీలు నడపలేమని ప్రయివేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు సైతం బంద్ నిర్వ హించాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి.. విద్యారంగ సమస్యను పరిష్క రించడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బాలరాజు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి హరిప్రభ, మండల అధ్యక్షుడు ఉపేందర్, మండల, కమిటీ సభ్యులు, శ్రీను, కువార్, అభిషేక్, సాయి,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ ఆపేయాలి

సీపీఐ(ఎం) ఏరియా కమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-పటాన్‌చెరు

పెద్దకంజర్ల గ్రామంలో రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తున్న బలవంతపు భూసేకరణను వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎం) ఏరియా కమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బలవంతపు భూసేకరణ వెంటనే ఆపివేయాలంటూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు అనంతరం తహసీల్దార్ రంగారావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పెద్దకంజర్ల గ్రామంలోని సర్వే నెంబర్లు 120, 121, 125లలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ రైతుల నుండి దాదాపు 20 ఎకరాలను టౌన్‌షిప్ అభివృద్ధి పేరుతో భూసేకరణ కోసం చర్యలు చేపట్టిందన్నారు. ఒక ఎకరాకు రూ.15 లక్షల 75 వేల ప్రకటించిందన్నారు. అయితే దాదాపు 100 మంది రైతులకు నష్టపరిహారం అందలేదని గ్రామంలో గ్రామ సభ నిర్వహించకుండా రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం బలవంతపు భూసేకరణ చేపట్టిందన్నారు. ప్రస్తుతం హెచ్ఎండిఏ అధికారులు కూడా వచ్చి రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతపు భూసేకరణ కార్యక్రమం చేపడుతున్నారని ఆరోపించారు. హెచ్ఎండిఏ చర్యల వల్ల రైతులు విలువైన భూములను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గ్రామ రైతులకు నష్టపరిహారం ఇచ్చేంతవరకు ఎలాంటి భూసేకరణ చేపట్టొద్దని డిమాండ్ చేశారు. ఈ సమస్య గురించి గతంలోనే తహసీల్దార్, కలెక్టర్, మంత్రికి కూడా విన్నవించామని.. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. నేటికీ రైతులకు ఎందుకు నష్టపరిహారం చెల్లించడం లేదని ప్రశ్నించారు. 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని లేదా భూమికి భూమి ఇవ్వాలన్నారు. ప్రతి కుటుంబానికి 300 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగయ్య,ముత్యాలు, నర్సింలు, దుర్గయ్య, నగేష్ నాగభూషణం గ్రామ రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-హత్నూర

దళారులను నమ్మి మోసపోకుండా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. మండలంలోని కాసాల, దౌల్తాబాద్, దేవులపల్లి, హత్నూర, నవబ్‌పేట్, సిరిపుర తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం సన్న వడ్లతో పాటు దొడ్డు వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎటువంటి నిబంధనలు లేకుండా అలాగు,, వచ్చిన ధాన్యాన్ని తరుగు పేరిట తగ్గించకుండా వెంటనే తూకం వేయాలని కోరారు. రైతులకు త్వరితగతిన అకౌంట్లో డబ్బులు జమ చేసేలా ఆఫీసర్లు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వావిలాల నరసింహులు, గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి, నరసింహారెడ్డి, కాసాల రామ్‌రెడ్డి, డైరెక్టర్లు రావులకోరి వెంకటేష్, బాగయ్య, దుర్గయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

ఆవిష్కరించనున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్





నవతెలంగాణ-రామాయంపేట

మండల పరిధిలోని దంతపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ శనివారం జరగనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు సాకలి సిద్దయ్య, సాకలి శంకర్, సాకలి పెద్ద రాములు ఉన్నారు.

రెసిడెన్షియల్ ఐటిఐలో దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-హత్నూర



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువకుల సాంకేతిక నైపుణ్యాలను మరింత మెరుగు పరిచి వారికి ఉద్యోగ- ఉపాధి అవకాశాలు పెంపొందించాలని టాటా టెక్నాలజీ లిమిటెడ్‌తో హత్నూరలోని ఐటిఐలో దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్టు ఐటీఐ ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మి తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదో తరగతి పాసైన విద్యార్థులు నిర్దేశించిన ఆరు కోర్సుల్లో ప్రవేశాలను పొందవచ్చు అన్నారు. ఏడాది కాలం శిక్షణలో మ్యానుఫ్యాక్షరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానూఫ్యాక్చరింగ్ టెక్నీషియన్స్, ఆర్టిఫిషియన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్.. కోర్సులతో పాటు రెండేళ్ల కాలం శిక్షణ లో బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ మెకానికల్, అడ్వాన్స్డ్ సీ ఎన్ సీ మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ కోర్సులు ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 30లోపు పదో తరగతి పాసైన మెమో, టీసీ, బోనాఫైడ్, కుల ధ్రువీకరణ, ఆధార్‌లతో హత్నూర ఐటీఐలో నేరుగా కలిసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రజా జీవితంలో ఆరోగ్యం ముఖ్యం..

నవతెలంగాణ-సంగారెడ్డి



నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండే ప్రజాప్రతినిధులకు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని హ్యాపీ హెల్త్‌కేర్ మల్టిస్పెషాలిటీ క్లినిక్‌ను శుక్రవారం ఆయన సందర్శించి రోటీన్ డెంటల్ చెకప్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. ఉరుకుల పరుగుల జీవితంలో ముఖ్యంగా దంత ఆరోగ్యం చాల ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా డా. శిల్ప ముదిరాజ్.. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ రామప్ప, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-రామచంద్రాపురం

మెయింటెనెన్స్ మరియు చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ కోసం నేడు(శనివారం) ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 వరకు 33/11 కెవి అశోక నగర్ సబ్ స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ మయూరినగర్ ఫీడర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ ఆపరేషన్ రాజేష్ తెలిపారు. మయూరి నగర్, సాయి కృపానగర్, సాయి భగవాన్ కాలనీ, శ్రీ సాయి నగర్, షిర్డీ సాయి కాలనీ, కాకతీయ నగర్(కొంత భాగం), లైఫ్ లైన్ స్కూల్ వెనుక ప్రాంతం వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 01:00 నుండి 4:00 వరకు 11 కెవి అశోక్‌నగర్ ఫీడర్ మెయింటెనెన్స్ కోసం కాకతీయ నగర్, జ్యోతినగర్, వినాయకనగర్, కానుకుంట, ఎంఎస్‌ఆర్ స్కూల్ వైపు, బాంబే హైవే ప్రాంతంలో అంతరాయం ఉంటుందన్నారు. కాబట్టి ప్రజలు సహకరించాలన్నారు.

అంగన్వాడీ కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని పారిశ్రామిక పంచాయతీ గ్రామమైన కాజిపల్లి 181 జీఎంఆర్ కాలనీలో అంగన్వాడీ ఏర్పాటు కోసం శుక్రవారం స్థల పరిశీలన చేశారు. గతంలో కాజిపల్లి ప్రాంతాన్ని కలెక్టర్ వల్లూరి క్రాంతి పర్యటించిన నేపథ్యంలో అంగన్వాడితో పాటుగా వైద్య సౌకర్యం, పాఠశాల ఏర్పాటు చేయాలంటూ 181 జీఎంఆర్ కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అధికారులు అంగన్వాడీ స్థల పరిశీలన చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌సత్యనారాయణ, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఏఐఐఎంఎస్ మదురైలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



నవతెలంగాణ-మునిపల్లి


మండల పరిధిలోని బుదేరా గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి రాజు (రాజుటీచర్) కూతురు రాజకుమారి ఏఐఐఎంఎస్ మధురైలో సీటు సాధించింది. ఈ సందర్భంగా బుదేరా మాజీ ఎంపీటీసీ మనోహర్ ఆధ్వర్యంలో శుక్రవారం బుదేరా జడ్పీహెచ్‌ఎస్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఏఎస్పీ, సీనియర్ అడ్వకేట్‌ఆనందం హాజరై మాట్లాడారు. మంచి ప్రణాళికతో పాటు, మెలకువలు నేర్చుకొని, పోటీ పరీక్షలలో విజయాలు సాధించ వచ్చున్నారు. అలాగే జీవితాన్ని ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకెళ్ళేవారు తప్పనిసరిగా విజయం సాధిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులందరూ రాజకుమారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. చిన్నప్పటి నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భీంసింగ్, డాక్టర్ మారుతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'వింధ్య ఆర్గానిక్స్' మెరుగైన వేతన ఒప్పందం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం పారిశ్రామికవాడలోని వింధ్య ఆర్గానిక్ పరిశ్రమ కార్మికులకు వేతన ఒప్పందం కుదిరింది. పరిశ్రమ యాజమాన్యంతో చర్చించిన అనంతరం రూ.10,100 వేతన ఒప్పందాన్ని అమలు పరుస్తూ రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్‌రెడ్డి.. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ సమక్షంలో ఒప్పంద పత్రాలను కార్మికులకు శుక్రవారం అందజేశారు.వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ..కార్మికుల తరపున సహకరించిన అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్మికుల శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ భాస్కర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్,సతీష్,శంకర్,కృష్ణమోహన్,మల్లిఖార్జున, మహేష్‌తదితరులు పాల్గొన్నారు.



గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-వట్‌పల్లి

ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో.. తీవ్ర గాయాలై 15 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు, మృతుని కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సాయిపేట గ్రామానికి చెందిన మ్యాతరి శివకోటి(46) 15 రోజుల క్రితం తన ఎద్దులను విక్రయించడానికి వట్‌పల్లి సంతకు వచ్చాడు. సరైన ధర రాకపోవడంతో.. ఆ రోజు సాయంత్రం ఎద్దులను తోలుకుని తన అత్తగారి గ్రామమైన మేడికొండకు వెళ్లాడు. ఆ మరుసటి రోజు సాయంత్రం ఎద్దులను తీసుకుని స్వగ్రామానికి బయల్దేరగా గ్రామ శివారులోని కాలువలో కాలుజారి పడిపోయాడు. అక్కడే ఉన్న అతడి బావ రాజు గమనించి అతడిని బయటికి తీయగా.. అప్పటికే బలమైన గాయాలయ్యాయి. వెంటనే సంగారెడ్డిలోని న్యూరో హెూప్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి.. వారం రోజుల పాటు చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఐదు రోజులుగా అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. కాగా వైద్య ఖర్చులు రూ.5లక్షలకు పైనే అయ్యాయని.. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ అమ్జద్ హుస్సేన్ తెలిపారు.

మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-చౌటకూర్

శ్రీ సాయికృష్ణ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్ సంగారెడ్డి వారి సౌజన్యంతో బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి వచ్చిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి.. అవసరం ఉన్న వారికి మందులు కూడా అందజేసినట్టు డాక్టర్ అవినాష్,లక్ష్మీ ప్రసన్న తెలిపారు. అదేవిధంగా ఆపరేషన్స్ ఉన్నవారం సంగారెడ్డిలోని శ్రీ సాయి కృష్ణ హాస్పిటల్‌కు రావాలన్నారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్లతో పాటు స్టాఫ్ నర్స్‌లు ఝాన్సీ, నికిత,నాగరాజు, సుజాత, హాస్పిటల్ సిబ్బంది పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వీరమణి మొగుల య్య, జనార్ధన్, జాఫర్, బిజెపి నాయకులు గాండ్ల శ్రీనివాస్,రామకృష్ణ, కొర్పోల్ రాజు,రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చెరకు శాంపుల్స్ సేకరణ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మాటూరు శివారులో నూతనంగా గోదావరి గంగా ఆగ్రో ప్రొడక్ట్ చక్కెర ఫ్యాక్టరీ నవంబర్ 8వ తేదీన ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో మండలం లోని గంగ్వార్, మెటల్‌కుంట, రేజింతల్, మామిడ్గి గ్రామాల్లో ఫ్యాక్టరీ సిబ్బంది చెరుకు శాంపుల్స్‌ను రైతుల నుంచి శుక్రవారం సేకరించారు. చెరకు చక్కెర శాతం ఎంత వస్తుందో తెలుసుకునేందుకు శాంపుల్స్ సేకరించారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ ఫీల్డ్ ఆఫీసర్లు విష్ణువర్ధన్ రెడ్డి, ఫీల్డ్ మెన్ శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

అక్రమ టపాసులను స్వాధీనం చేసుకున్న పోలీసులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్‌నగర్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన పలు రకాల బాణా సంచాలను పక్కా సమాచారంతో ఎస్ఐ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో దాడి చేసి.. స్వాధీనం చేసుకున్నారు. బాణాసంచాలను నిల్వ ఉంచిన అశోక్‌నగర్‌కు చెందిన వై.ఆదినారాయణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కార్యాలయాలే బార్లు!

- శృతిమించుతున్న మందుబాబుల ఆగడాలు
- అడ్డాగా మారిన రెవెన్యూ, ఎంపీడీవో ప్రాంగణం

నవతెలంగాణ-ఝరాసంగం

బహిరంగ ప్రదేశాల్లో మందుబాబులు యథేచ్ఛగా మద్యం సేవించి వివిధ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. గుడి, బడి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా మద్యం తాగుతున్నారు. దాంతో వివిధ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, మహిళలు ఒంటరిగా వెళ్లడానికి భయాందోళన చెందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని కార్యాలయాలైతే నిత్యం బార్లను తలపిస్తున్నాయి. మరికొన్ని కార్యాలయాల్లో సాయంకాలం సమయంలో మహిళా అధికారులు విధులు నిర్వహించడానికి భయపడుతున్నారు. ఇంత జరుగుతున్న మద్యం తాగే వారి విచ్చలవిడితనానికి అడ్డుకట్ట వేసే వారే కరువయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఒకే ప్రాంగణంలో ఏడు కార్యాలయాలు..

మండల కేంద్రంలోని ఒకే ప్రాంగణంలో మండల ప్రజాపరిషత్, రెవెన్యూ, మహిళా స్త్రీ శక్తి భవనం, పంచాయతీరాజ్ డిప్యూటీ కార్యాలయం, మండల గ్రంథాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్, ఎన్‌ఆర్‌ఈజీఎస్, పీఏసీఎస్ కార్యాలయం, గోడౌన్ వంటి కార్యాలయాలు ఉన్నాయి. ఈ కార్యాలయాలకు నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఉదయం నుండి సాయంత్రం వరకు రాకపోకలు సాగిస్తారు. ప్రత్యేకించి మహిళా స్త్రీశక్తి భవనానికి అనేక మంది మహిళల సంఘాల సభ్యులతోపాటు వివిధ శాఖల మహిళా ఉద్యోగులు విధులకు హాజరుకావాల్సి ఉంటుంది. ఈ ప్రాంగణంలో ఉదయం లేవగానే మద్యం బాటిల్లు ఎక్కడ బడితే అక్కడ విచ్చలవిడిగా తాగేసి వదిలేసిన బాటిల్స్ దర్శ నమిస్తున్నాయి. మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు, పక్కన ఉన్న హెూటళ్లను మందుబాబులు అడ్డాలుగా మారుస్తున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ సబ్‌స్టేషన్‌కు వెళ్లే దారి పక్కన ఉన్న పీఏసీఎస్ గోడౌన్ కట్టాలను సైతం టేబు ల్‌గా మారుస్తున్నారు. సాయంత్రం 6 నుంచి 10 గంటల వరకు మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు. ఈ కార్యాల యా లకు 100 మీటర్ల దూరంలోనే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎస్సీ బాలుర వసతి గృహాలు ఉన్నాయి. ఈ దారి గుండా వెళ్లాల ంటే ప్రజలు, మహిళా ఉద్యోగులు, విద్యార్థులు భయా ందో ళనకు గురవుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. పీఏ సీఎస్ గోడౌన్‌ల దగ్గర, ఎంపీపీ ప్రాంగణంలో సాయం త్రమైతే మందు బాబులు వాలిపో తున్నారని స్థానికులు వాపోతున్నారు. కొంతమంది అయితే మద్యం తాగి అక్క డే సీసాలను పగలగొడుతున్నారు.



అంతేకాకుండా చెట్లు, మైదానాల్లో ఇదేతంతు నడుస్తోంది. దాంతో కార్యాలయాలకు వచ్చే ప్రజలతోపాటు ఉద్యోగులు ఇబ్బం దులు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో మద్యం తాగుతు న్నట్టు అధికారులకు తెలిసినప్పటికీ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు.



అంగన్వాడీ రికార్డులు పరిశీలించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని తుర్కవడగామ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీఓ సత్తయ్య శుక్రవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని చాలా అంగన్వాడీ సెంటర్లో కుళ్లిన గుడ్లతో పాటు నాణ్యమైన భోజనం అందించడంలేదని తనదృష్టికి వచ్చిందని.. అందుకే అన్ని సెంటర్లను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. పిల్లలకు, బాలింతలకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించా లని టీచర్లకు సూచించారు. అనంతరం గ్రామంలో తిరిగి పారిశుధ్యాన్ని పరిశీలించారు. గ్రామానికి సరఫరా అయ్యే మిషన్ భగీరథ నీటి ట్యాంక్‌ను శుభ్రం చేయించారు. ట్యాంకును శుభ్రం చేస్తూ నీటిని సరఫరా చేయాలని కార్యదర్శికి సూచించారు. నీటి పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుభాష్ అంగన్వాడీ టీచర్లు, ఆశా, ఆయాలు పాల్గొన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- రాయల్ జూనియర్ కళాశాలలో ఫ్లాగ్ డే వారోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి అని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. రాయల్ జూనియర్ కళాశాలలో ఫ్లాగ్ డే వారోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతీయేడు అక్టోబర్ 21వ తేది నుండి 31వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (ఏక్తా దివాస్)వరకు పోలీసు ఫ్లాగ్‌డే వారోత్సవలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సీఆర్‌పీఎఫ్ ఎస్ఐ కరమ్‌సింగ్ నాయకత్వంలోని 20 మందితో లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తున్న భారత జవాన్ల పై చైనా ఆర్మీ దొంగదాడి చేసి 10 మందిని హతమార్చిందన్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతీయేడు అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్స వంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నమన్నారు. ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని బ్లడ్ డొనేషన్ క్యాప్ వంటి కార్యక్ర మాలు, పోలీసు అమరుల కుటుంబ సభ్యులను కలిసి వారి యోగాక్షేమాలు తెలుసుకోవడం, స్కూల్స్, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు పోలీసు శాఖ పనితీరు గురించి అవ గాహన కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలను నిర్వహి ంచడం జరుగుతుందన్నారు.



జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే కఠోర శ్రమ తప్పదని, అందుకు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సకారం చేసుకునే విధంగా సాధన చేయాలని సూచించారు. చెడుకు వ్యాసనాలకు ఆకర్షితులు కావొద్దని, మన చుట్టూ జరుగుతున్న చట్టా వ్యతిరేక అసాంఘీక కార్యకలాపాలు మరియు ర్యాగింగ్స్ వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలపై బాధ్యత గల భారత పౌరులుగా పోలీస్ శాఖకు సమాచారం అందిం చాలని, జిల్లా ఎస్పీ ఫోన్ నెంబర్ 8712656777కు నేరుగా సమాచారం అందించాలని సూచించారు. జిల్లా ప్రజల ధన మాన ప్రాణ రక్షణలో జిల్లా పోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల రక్షణ దృష్ట్యా షీ-టీం బృందాలు స్కూల్స్, కళాశాల, బస్ స్టాండ్ ప్రాంతాలలో నిఘా వేసి ఉంటాయన్నారు. ఎలాంటి అత్యవసర సమయ ంలోనైన డయల్ 100 చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాయల్ కళాశాల ప్రిన్సిపల్ కృపానిధి, యువజన సంఘాల నాయకులు కూన వేణు, రాయల్ కళాశాల, శ్రీతేజ కళాశాల, ప్రభుత్వ మహిళా

రైతు సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

నవతెలంగాణ-పటాన్‌చెరు

రైతు సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ముత్తంగి, పటాన్‌చెరు పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ఈ క్రమంలోనే సన్న వడ్లకు రూ.500 బోనస్ అందిస్తున్నదన్నారు. ఏ వన్ గ్రేడ్ క్వింటాలుకు రూ.2320, సన్న వడ్లకు క్వింటాలకు రూ.2820 మద్దతు ధర అందిస్తున్నదన్నారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన




ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు రాఘవేంద్రారెడ్డి, బిక్షపతి, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, డైరెక్టర్లు, అధికారులు నాయకులు, పాల్గొన్నారు.

4 నెలలుగా వేతనాలు పెండింగ్

- ఇబ్బందులు పడుతున్న ఈఎస్ఐ హాస్పిటల్ అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులు
- వెంటనే వారికి జీతాలు ఇవ్వాలి
- ఈఎస్ఐ సూపరింటెండెంట్, డీసీఎల్‌లో వినతి

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం ఈఎస్ఐ హాస్పిటల్‌లో అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే వారికి వేతనాలు అందించాలని సీఐటీయూ నాయకులు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐ టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడు తూ.. ఈఎస్ఐ కార్మికులకు జీతాలు అందించాలని ఈఎస్ఐ సూపరిండెంట్, డీసీఎల్‌లో వినతి పత్రాలు ఇచ్చామని, ధర్నాలు నిర్వహించడం జరిగిందని అయినా కూడా జీతాలు ఇప్పటికీ రాలేదన్నారు. నాలుగు నెలలుగా జీతాలు లేకపోవడంతో ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల ఫీజులు, నిత్యవసర సరుకులు కొనుకలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నార న్నారు. ఈఎస్ఐ కార్పొరేషన్ వాళ్లు కాంట్రాక్టర్లు సంబంధిత అధికారులు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. సోమ వారం వరకు జీతాలు రాకపోతే విధులను బహిష్కరించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై ఈఎస్ఐ సంబంధిత డాక్టర్లకు వినతి పత్రం అందజేశామన్నారు. వైద్య ఆరోగ్య శాఖమంత్రి, కలెక్టర్ పట్టించుకుని కార్మికులకు వెంటనే జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేష్, యాదయ్య, సాయిలు, లోక్‌నాథ్, సంతోష, హంసమ్మ పోచమ్మ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా సీసీరోడ్డు నిర్మాణం

నవతెలంగాణ-పటాన్‌చెరు

వ్యాపారస్తులకు, వ్యాపార సముదాయాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నూతన సీసీరోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుంచి పాత మార్కెట్ మీదుగా గౌతమ్ నగర్ శాంతినికేతన్ పాఠశాల వరకు రెండు కోట్ల రూపాయలతో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన రోడ్డు నిర్మాణం మూలంగా తమ వ్యాపారాలకు ఇబ్బంది కలగడంతో పాటు, పలు దుకాణాల్లోకి వర్షపు నీరు వస్తుందని వ్యాపారులు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. శుక్రవారం ఉదయం స్థానిక కార్పొ రేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యాపారస్తులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ



సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న రోడును కొద్ది మేర తొలగించడంతో రోడ్డు వేయాలని రెండు వైపులా డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించినప్పుడే పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్‌కు తరలిన కార్మికులు





నవతెలంగాణ-సదాశివపేట, నారాయణఖేడ్‌రూరల్

మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలని, పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ హైదరబాద్ సిడిఎంఎ ఆఫీస్ ఎదుట శుక్రవారం చేపట్టిన ధర్నాకు సదాశివపేట నుంచి మున్సిపల్ కార్మికులు, నారాయణఖేడ్ నుంచి మున్సిపాల్ వర్కర్స్ డ్రైవర్స్ తరలివెళ్లారు. ఈ సందర్భంగా సదాశివపేటలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, నారాయణఖేడ్‌లో ఏరియా కార్యదర్శి రమేష్‌లు మాట్లాడుతూ.. మున్సిపల్‌లో కాంట్రాక్ట్ కార్మికులు అనేక ఏండ్లుగా తక్కువ వేతనంతో పనిచేస్తున్నా.. వారి శ్రమను ప్రభుత్వాలు గుర్తించట్లేదన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. మున్సిపల్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. రెండో పీఆర్‌సీలో కనీస వేతనం రూ.26,000తో పాటు కేటగిరీలవారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఇలాంటి పలు అంశాలపై మున్సిపాల్ కమిషన్ డెరెక్టర్ కార్యాలయంలో గంటపాటు చర్చలు జరిపారని, అనంతరం డైరెక్టర్ సభ వద్దకు వచ్చి.. కార్మికులకు 8 గంటల పని ఒక్కపూట మాత్రమే చేపించాలని మున్సిపాల్ కమిషనర్లకు చెబుతామన్నట్టు తెలిపారు. అంతేకాకుండా కాస్మోటిక్స్ నెలవారిగా ఇచ్చేవిధంగా చూస్తామన్నారని.. జీతాలు కూడా ప్రభుత్వం తో చర్చించి పెంచె విధంగా చూస్తామన్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో సదాశివపేటలో మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య, మనీష్, నర్సింలు, కృష్ణ, రవి, గణేష్, రుక్కమ్మ రాజు, మొగులమ్మ, సంతోష, నారాయణఖేడ్‌లో మున్సిపాల్ అద్యక్షురాలు చంద్రకళ, శకుంతల, రాజు, ఏసు కుమర్, నాగన్న, జైరాజు, నర్సమ్మ, సిద్దమ్మ సమమ్మ సునీత, గాలమ్మ బెబి, నిర్మాల, సుశీల తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ వట్‌పల్లి మండల కార్యవర్గం ఏకగ్రీవం

నవతెలంగాణ-వట్‌పల్లి

టీపీటీఎఫ్ వట్‌పల్లి మండల కార్యవర్గాన్ని రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రామచందర్ సమక్షంలో ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. వట్టిపల్లి మండల శాఖ అధ్యక్షులుగా లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి.సయ్యద్, కార్యదర్శిలుగా శివకుమార్, సంజీవరెడి, జిల్లా కౌన్సిలర్లు చంద్ర ప్రకాష్, దేవ్‌సింగ్, కమిటీ కన్వీనర్ ఏం.విట్టల్, సభ్యులుగా వేణు కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా శివకుమార్, సభ్యులు కార్తీక్ కుమార్, అకాడమిక్ కన్వీనర్ బిఅశోక్, సభ్యులు శ్రీరామ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిత్విన్ రెడ్డి, యాదయ్య,



శ్రవణ్ కుమార్, విపుల్, షాదుల్లా, పరమేశ్వర్, సాయిలు చారి, వినయ్, సాగరి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని చిల్డ్రన్ పార్క్

శిథిలావస్థకు చేరుతున్న పార్కు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు


నవతెలంగాణ-సదాశివపేట





సదాశివపేట పట్టణంలోని పదో వార్డులో అత్యంత విశాలవంతమైన చిల్డ్రన్ పార్కును దాదాపుగా రెండు కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసినప్పటికీ ఆచరణలోకి తేక అర్ధాంతరంగా వదిలేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పనులు పూర్తయినప్పటికీ.. నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఆహ్లాదకరమైన వాతావరణంలో వాకింగ్ ట్రాక్‌తో పాటు, పిల్లల ఆట వస్తువులు అదేవిధంగా రకరకాల జంతువుల బొమ్మలు, పండ్ల ఆకారంలో బొమ్మలు ఏర్పాటు చేసినప్పటికీ పార్కును మాత్రం ప్రారంభించడం లేదు. ఏండ్ల నుంచి అలాగే వదిలేయడంతో.. ప్రారంభం కాకముందే శిథిలావస్థకు చేరుతున్నది.మున్సిపల్ అధికారులు మాత్రం పార్కు ప్రారంభం కోసం చర్యలు తీసుకోవట్లేదు. ఇప్పటికైనా అధికారులు సత్వరమే చర్యలు తీసుకుని.. అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

మల్లారెడ్డికి ఘన నివాళ్లు..



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీ వ్యవస్థాపకులు, మాజీ వార్డు సభ్యులు కీర్తిశేషులు మల్లారెడ్డి 22వ వర్థంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. మల్లారెడ్డి కుమారుడు మాజీ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లారం యాదిరెడ్డి.. మల్లారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా బొల్లారం లోని డిజైర్ సొసైటీలో అనాథ పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28న భవిష్య నిధి ఆధ్వర్యంలో నిధి ఆపీకే నిఖత్

నవతెలంగాణ-పటాన్‌చెరు

భవిష్య నిధి సంస్థ ద్వారా సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులో భాగంగా ఈనెల 28న నిధి ఆపీకే నిఖత్ 2.0 నిర్వహించనున్నట్టు పటాన్‌చెరు ప్రాంతీయ భవిష్య నిధి కమిషనర్ విశాల్ అగర్వాల్ ఓ ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా నిజాంపేట్ విజ్ఞాన్ విద్యాలయ లిమిటెడ్, సంగారెడ్డి జిల్లా చెట్ల పోతారం,సెంచురీ ఫైబర్ ప్లేట్స్ ప్రైవేటు లిమిటెడ్(యూనిట్ -2), పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలోని జెన్సింత్ ప్రయోగశాలలో ఈనెల 28న ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5:45 గంటల వరకు శిబిరాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. భవిష్య నిధి గురించి సమస్యలు ఉన్న వారు పైన పేర్కొన శ 3 కేంద్రాల్లో తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

పశువైద్యాధికారులు సమయపాలన పాటించాలి

- గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ మండలంలోని మాచవరం గ్రామంలో ఉన్న పశు వైద్య శాలను, మెదక్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిల్వ గదిని, పశు వైద్య శాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు సమయ పాలన పాటించాలని, పశువులకు సమయానికి వ్యాక్సిన్ వేయాలని, పశువులకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా గ్రంథాలయంలోని పరిసరాలను, మరుగు దొడ్లను పరిశీలించారు. గ్రంథాలయంలో ఇంటర్నెట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. నూతన పుస్తకాలు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శుక్రవారం రామాయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేలసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డైరెక్టర్ లద్ద నిర్మల నర్సింలు ప్రారంభించారుమీ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని, ప్రైవేటు దళారులకు అమ్మి మోసపోవద్దని, రైతులు ధాన్యాన్ని మ్యాచర్ వచ్చే విధంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, సంగు స్వామి, లద్ద ప్రీతి, లద్ద సురేష్, గొల్ల రాజ్యం, వడ్ల శీను, భాజగౌరయ్య, గొల్ల శ్రీనివాస్, ఆకుల రమేష్, బిజ్జా దాసు, లద్ద నర్సింహులు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

- పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం



నవతెలంగాణ-రామాయంపేట

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ భాదే చంద్రం అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి వద్ద శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, కాంగ్రెస్ నాయకులు రమేశ్ రెడ్డి, సీఈవో పుట్టి నరసింహులు, పిఎసిఎస్ డైరెక్టర్ పోచమ్మల ఐలయ్య, కౌన్సిలర్ లు దేమే యాదగిరి, సుందర్ సింగ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పోలీసులకు సూచించారు. నర్సాపూర్ పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో విసేబుల్ పోలిస్టింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు పోలీస్ స్టేషన్లన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఆధునాతన టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని చెప్పారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరు బాగుందని కితాబిచ్చారు. ఈ సమావేశంలో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు

విష సర్పాలు వస్తున్నాయని కాలనీ వాసుల శ్రమదానం



నవతెలంగాణ-రామాయంపేట

కెసిఆర్ కాలనీలోకి విష సర్పాలు వస్తున్నాయని కాలనీవాసులు, శ్రమదానం చేసి శుక్రవారం చెట్ల పొదలు చెత్తాచెదారం శుభ్రం చేశారు. కెసిఆర్ కాలనీ అధ్యక్షులు కట్ట ప్రభాకర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా విషసర్పాలు కాలనీకి వస్తున్నాయని, కాలనీ చుట్టూరా ముళ్ళపొదలు, చెట్లు ఉండడంతో కాలనీవాసులు ఇదిగో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో పట్టణ కేంద్రం నుండి రాకపోకలకు కష్టంగా మారిందన్నారు. అందులో రాత్రి వేళ పాములు పెద్ద ఎత్తున తిరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయమై కేసీఆర్ కాలనీ సంఘం ఆధ్వర్యంలో శ్రమదానం చేసి ముళ్ళ పొదలను రోడ్డును శుభ్రం చేసినట్లు తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ చిన్న శంకరంపేట.

మండలంలోని ఎస్ కొండాపూర్ గ్రామంలో మడూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. సొసైటీ డైరెక్టర్ విట్టల్ నాయక్ తో కలిసి వైస్ ప్రెసిడెంట్ యాదగిరి వరి ధాన్యం సంచిని తూకం వేశారు. మద్దతు ధర ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2320 రూపాయలు, సాధారణ రకం వరి ధాన్యానికి 2300 రూపాయలు, తమ శాతం 17 ఉండాలని సూచించారు. ఈ సీఈఓ కృష్ణ, రవీందర్, శేఖర్, సత్య గౌడ్, శంకర్ గౌడ్, నాగరాజు, సుధాకర్, శ్రీను, ఆంజనేయులు, నర్సింలు, తదితర రైతులు పాల్గొన్నారు.

హిందూ సంఘాల ఆధ్వర్యంలో బంద్..భారీ ర్యాలీ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

హిందూ ఆరాధ్య దేవి, దేవతల విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రమైన హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్దశంకరంపేటలో నిరసన, బంధు కార్యక్రమం నిర్వహించారు. వ్యాపార వాణిజ్య సంస్థలు, అన్ని కుల సంఘాల బాధ్యులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి నిరసన కార్యక్రమంలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. రామాలయం నుంచి హిందూ సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పట్టణ పురవీధుల గుండా జైశ్రీరామ్, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవి, దేవతల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై ప్రభుత్వం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విట్టల్, హిందూ సంఘాల ఐక్యవేదిక బాధ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెద్ద శంకరంపేట ఎస్సై శంకర ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు కార్యక్రమం చేపట్టారు.

పోస్ట్ఆఫీస్ సిబ్బంది చేతివాటం-పెన్షన్ దారుల ఆగ్రహం



నవతెలంగాణ-రామాయంపేట

రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు, బీడీ కార్మికులకు పంపిణీ చేస్తున్న ఆసరా పథకంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది చేతివాటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాయంపేటలోని పోస్ట్ ఆఫీసులో ఆసరా పెన్షన్ పంపిణీలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది 2016 బదులు, రూ.2,000 మాత్రమే చెల్లిస్తూ రూ.16 కోత విధిస్తున్నారని మండిపడుతున్నారు. ఇలా వందలాదిమంది పెన్షన్ దారులకు రూ.16 చొప్పున ప్రతి నెల వేలాది రూపాయలు పోస్టల్ సిబ్బంది నొక్కేస్తున్నారని శుక్రవారం ఆసరా పింఛన్ దారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.4000 పింఛన్ ఇస్తానన్న ప్రభుత్వం మోసం చేయడమే కాక, తిరిగి రూ.2016 నుంచి కోత విధించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోబోటిక్స్‌లో శిక్షణ



నవతెలంగాణ-మెదక్ టౌన్

భౌతిక శాస్త్ర విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ ఆధ్వర్యంలో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ సహకారంతో "రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్" అనే అంశంపై రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రోబోటిక్స్ భవిష్యత్తులో అనేక మానవ అవసరాలను తీర్చబోతుందని, విద్యార్థులు ఈ అంశంపై అవగాహన కలిగి ఉండటం అవసరమని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా సైన్స్ అధికారి రాజారెడ్డి హాజరై, విద్యార్థులు సైన్సును ఇష్టంగా అభ్యసించాలని, తద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 80 మంది భౌతిక శాస్త్ర విద్యార్థులకు, సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ తరపున జస్వంత్, రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్ ప్రోగ్రాం ఆఫీసర్, వారి బృందం ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ అందించారు. ఈ శిక్షణలో విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలు నేర్పించారు. శిక్షణ పొందిన విద్యార్థులు ఆ తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో కాలేజీల్లోని ఇతర విద్యార్థులకు రోబోటిక్స్ గురించి అవగాహన కల్పించేందుకు ముందుకొస్తారు. సోహం అకాడమీ ప్రతినిధులు మాట్లాడుతూ, "రోబోటిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, సమస్య పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరచడం తమ లక్ష్యం" అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న అతిపెద్ద రోబోటిక్స్ విద్యా కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 16 జిల్లాల్లో 285 పాఠశాలలలో 47,875 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. త్వరలో మరిన్ని జిల్లాల్లో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఏ. సింహారెడ్డి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమల్ రెడ్డి, భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు సుధారాణి, కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు నిదర్శిని, కాశీ విశ్వనాథ్, నరేష్ గౌడ్, చంద్రశేఖర్, టి.ఎస్.కె.సి. మెంటార్ అంజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

- జిల్లా కార్యదర్శి ఏ.మల్లేష్



నవతెలంగాణ-తూప్రాన్: తూప్రాన్ పట్టణంలో నవంబర్ 2,3 తేదీలలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) మెదక్ జిల్లా 15వ మహాసభలను జయప్రదం చేయాలనీ సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఏ.మల్లేష్ కోరారు. ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కార్మికుల, రైతులు, పేదలు, కూలీలు, మహిళలు, దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన సిపిఐ(ఎం) పోరాటం చేస్తుందన్నారు. జిల్లాలో కార్మికులకు కనీస వేతనాలు, చట్టపరమైన హక్కులు కావాలని, ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న పార్టీగా సిపిఐ(ఎం) ఉందని తెలిపారు. జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న ధరణి, భూ సమస్యల పరిష్కారం చేయడం రైతాంగం తరుపున నిలబడి పోరాటం చేసిందన్నారు. దళితులు, మహిళలు, ఇతర వర్గాల సమస్యల పైన సిపిఐ(ఎం) నిరంతరం పోరాటం చేసిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్న సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయడం కోసం జిల్లా మహాసభలకు రాష్ట్ర జిల్లా నాయకులు ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.మహేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు, సంతోష్, జిల్లా కమిటీ సభ్యులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

- విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి
- ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్





నవతెలంగాణ-మెదక్ టౌన్/హవేలీ ఘనపూర్

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ మేరకు మెదక్ పట్టణంలో డిప్యూటీ తహసిల్దార్ మహేందర్‌కు, హవేలిఘనపూర్‌లో తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న రూ.8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు మెంబర్స్ మెంట్‌ను విడుదల చేయాలన్నారు. అదేవిధంగా స్కాలర్షిప్ లతో సంబంధం లేకుండా చదువు పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అనేక సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు అద్దె భవనంలో ఉంటూ సరైన మౌలిక సదుపాయాలు లేక సతమతం అవుతున్నారన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం చూపకుండా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నియోజక వర్గ ఇంచార్జులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజుల కమిటీ ఏర్పాటు చేసి ఫీజు తీసుకోవాలన్నారు. విద్యా హక్కుచట్టాన్ని ఉల్లంఘించిన ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సభ్యులు భాను, అజయ్ పాల్గొన్నారు.

శాఖల వారీగా వివరాలు సేకరించిన సివిల్ సర్వీసెస్ అధికారులు

- మున్సిపల్‌లో ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్ల క్షేత్రస్థాయి పర్యటన



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 10 మంది ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు శాఖల వారిగా వివరాలను సేకరించారు. శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు 5 బృందాలుగా ఏర్పడి శుక్రవారం పట్టణంలోని వివిధ శాఖల కార్యాలయాలకు వెళ్లి వాటి పనితీరును వివరాలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ స్వచ్ఛభారత్ యాక్టివేషన్, డోర్ టు డోర్ టాక్స్ కలెక్షన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యాక్టివిటీస్, ఓడిఎఫ్, జిఎఫ్సిలతో పాటు ఇన్వార్డ్, అవుట్ వార్డ్ యాక్టివిటీస్‌ను తెలుసుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో జనన, మరణాలకు సంబంధించిన వివరాలు , మెప్మా శాఖకు సంబంధించిన పనితీరును తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించి ప్రజల జీవనశైలిని తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ ఐపీఎస్ ల బృందం సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ కాజా మొయినుద్దీన్,ఎస్సై శివానంద్, మేనేజర్ రఘువరన్, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అమర్ సింగ్, ఎంఈఓ, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు పర్వతి సత్యనారాయణ, మున్సిపల్ అధికారులు మధు, మున్సిపల్ వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఉద్యోగస్తులు సమయపాలన పాటించాలి
- తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్.



నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రితో పాటు సి హెచ్ సి కౌడిపల్లి ఆసుపత్రిని కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఉన్న రోగులతో మాట్లాడుతూ మీకు డాక్టర్లు వైద్య సేవలు ఎలా అందిస్తున్నారని సమయానికి మందులు ఇస్తున్నారా లని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి ఉద్యోగస్తులు సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించి రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సరైన సమయానికి అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరిండెంట్ డాక్టర్ శివదాయల్, నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పావని, డాక్టర్లు మిర్జా నజీమ్ బేగ్ ,రాజేష్ కుమార్, వంశీ ఆసుపత్రి సిబ్బంది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో భూ సమస్యలపై పోరాటానికి ప్రణాళిక సిద్ధం



- సీపీఐ(ఎం) రాష్ట కమిటీ సభ్యురాలు పద్మ

నవతెలంగాణ-మెదక్ టౌన్: జిల్లా కేంద్రంలోని కేవలం కిషన్ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమస్యాత్మకమైన భూములపై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బొప్పని పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ధరణి వలన అనేక భూ సమస్యలు తలెత్తాయన్నారు. రాష్ట్రంలో భూమాత పేరుతో ధరణి రద్దు పేరుతో భూ సమస్యలపై కాలయాపన చేస్తుండడంతో పేదల కుటుంబాల మధ్య గొడవలు అవుతున్నాయని, ప్రాణాలు తీసుకుంటున్నారన్నారు. సీపీఐ(ఎం) మెదక్ జిల్లా 15వ మహాసభలో భూసమస్యలపై తీర్మానం ప్రవేశ పెట్టి పోరాటానికి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీకి సూచించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి దేవయ్య, కే మల్లేశం మాట్లాడుతూ జిల్లాలో అనేక భూసమస్యలు ఉన్నాయన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణిలో 60 శాతం సమస్యలు భూసమస్యలే వస్తున్నాయన్నారు. భూసమస్యలపై అధికారులు దృష్టి పెట్టడంలో విఫలమయ్యారన్నారు. చేగుంట మండలం చిటోజిపల్లి, కొల్చారం మండలం కొంగోడు, పాపన్నపేట మండలం నామాపూర్, దౌలాపూర్, నాగసాన్ పల్లి రెవెన్యూ సమస్య, హవేలీ ఘనపూర్ మండలం గంగాపూర్, బ్యాతోల్, లింగసానిపల్లి గ్రామాలతో పాటు జిల్లాలోని ప్రతి గ్రామంలో భూసమస్యలపై కుటుం బాలలో సమస్యలు నెలకొంటున్నాయన్నారు. అందుకే నవంబర్ 2, 3 తేదీల్లో తూప్రాన్‌లో జరగబోయే సీపీఐ(ఎం) 15వ జిల్లా మహాసభలో తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నామన్నారు. భూ సమస్యపై పోరాటానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. నాయకులు జిల్లా ఉపాధ్యక్షురాలు బి నాగమణి, నాయకులు స్వామి, వెంకటయ్య, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివాయపల్లి, విరోజిపల్లి, రామోజీపల్లి, గొట్టిముక్కుల, కొత్తపేట, బూరుగుపల్లి, జమ్మికుంట గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలని సూచించారు. పెద్ద శంకరంపేట లోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని పరిశీలించి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఆర్ ఐ శరణప్ప, ఐకెపి ఎపిఎం గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా గౌడ్ దాచ సంగమేశ్వర్, ఆర్ ఎస్ సంతోష్ కుమార్, కుంట్ల రాములు, పెరుమాండ్ల గౌడ్ మహిళ సమాఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

జానకిరామ్ గౌడ్‌కు డాక్టరేట్ పురస్కారం రావడం గర్వకారణం

- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమంలి
- తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డిలి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ ముద్దుబిడ్డ, లయన్ జానకి రామ్ గౌడ్‌కు యునైటెడ్ థియలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆఫ్ బర్కెల్ కాలిఫోర్నియా అమెరికా సంస్థ, లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక సేవను గుర్తించి డాక్టరేట్‌ను అందజేశారు. డాక్టరేట్‌ను అందుకున్న సీనియర్ పాత్రికేయుడు సిఆర్.జానకిరామ్ గౌడ్‌కు ఆర్డీవో ం.జయచంద్రారెడ్డి అభినందనలు తెలిపారు. డాక్టరేట్ పురస్కారం పొందిన జానకిరామ్ గౌడ్‌కు శివశివాని ఫంక్షన్ హాలులో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేస్తూ నిరంతరం ప్రజల మధ్యలో నిలిచి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. సుదీర్ఘ కాలంగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ సమాజానికి ఆయన చేసిన సేవ చిరస్మరణీయమన్నారు. జానకిరామ్ గౌడ్ చేసిన సామాజిక సేవలను గుర్తించిన యునైటెడ్ థియోలాజికల్ రీసర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ హైకోర్టు న్యాయవాది వెంకటస్వామి ప్రోత్సాహంతోనే తాను లయన్స్ క్లబ్ ద్వారా అనేక ఆరోగ్యపరమైన సేవా కార్యక్రమాలను కొనసాగించానని జానకిరామ్ గౌడ్ తెలిపారు. అనంతరం వృద్ధులకు, మహిళలకు ఉచిత మందులను, చీరలను అందించారు. పాఠశాల విద్యార్థినిలకు నోటు పుస్తకాలు పెన్నులను సేవా సంస్థ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివానంద్, కౌన్సిలర్, లయన్ పల్లెర్ల రవీంద్ర గుప్తా, వ్యాపార వర్తక సంఘాల నాయకులు, పాత్రికేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్, ఆర్ఎంపి పి.ఎం.పి మండల అధ్యక్షులు అప్సర్, మాజీ ఎంపీటీసీలు, ఉపాధ్యాయులు మోజెస్, పురోహితులు సలాక రాజేశ్వర శర్మ, పాల్గొన్నారు.

శాస్త్రీయ సమాజం కోసం కృషి చేయాలి

- విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడాలి



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

సమాజంలో మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ లు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని బూరుగుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు చేతబడి, మంత్రాలు, దెయ్యాలు మూఢనమ్మకాలు విద్యార్థి దశలోనే వీడాలన్నారు. ఈ సందర్భంగా మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను ఉప్పులేటి నరేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి ధర్మారంలో శిక్షణలో ఉన్న భారత సర్వీసుల బృందం



నవతెలంగాణ-రామాయంపేట

రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో శిక్షణలో ఉన్న భారత సర్వీసుల బృందం పర్యటన నాలుగో రోజు కొనసాగింది. శుక్రవారం ప్రభుత్వ పశువుల ఆసుపత్రి, రేషన్ షాప్‌తో పాటు మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వం నుంచి రేషన్ షాప్ ద్వారా అందుతున్న సరుకుల వివరాలను తెలుసుకున్నారు. పశు వైద్యశాలలో అందిస్తున్న వైద్యం, మందుల సరఫరా వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి గౌరవ్ అగర్వాల్, ఐఎఫ్ఎస్ అధికారి ముదిత్ కుమార్ వర్మ, ఐ సి ఎఫ్ ఎస్ అధికారి రామ్ కిషన్, ఐఈసిఎస్ అధికారి విష్ణు, ఐసిఎల్ఎస్ అధికారులు దేవ్రత్, ప్రిన్స్, ఎంపీడీవో శాజీలొద్దీన్, పంచాయతీ కార్యదర్శి మహేందర్ తో పాటు పలువురు ఉన్నారు.

పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు

- జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ వరకు సమాజంలో పోలీసు ప్రతిష్టను మెరుగుపరచడంలో పోలీసుల పాత్ర అనే అంశంపై అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎస్. మహేందర్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎస్ఐ నుంచి పై స్థాయి అధికారి వరకు దృఢమైన శరీరంలో దృఢమైన మనస్సు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాసరచన పోటీలలో కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి, ఎస్ఐ నుండి పై స్థాయి అధికారి వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి ఆరుగురు పేర్లు రాష్ట్ర స్థాయికి పంపిస్తామన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణం వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు, నగదు రివార్డు అందజేస్తామన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
శనివారం | 26 అక్టోబర్ 2024 | www.navatelangana.com

మండలానికి విద్యుత్ ఏఈని నియమించాలి



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలానికి విద్యుత్ ఏఈని, లైన్ మెన్‌లను ప్రభుత్వం వెంటనే నియమించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో బదిలీలు అయిన ఇప్పటివరకు విద్యుత్ శాఖలో ఏఈ, లైన్ మెన్‌లను నియమించలేదని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ పట్ల ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఏఈ బదిలీపై వెళ్లిన వెంటనే ప్రభుత్వం వెంటనే ఏఈని మండలానికి నియమించాలని కోరారు. గ్రామాల్లో లైన్ మెన్‌లు లేక విద్యుత్ అంతరాయం ఎక్కువగా ఏర్పడుతుందని, సమస్యను పరిష్కరించే విద్యుత్ అధికారులు లేకపోవడంతో గంటల తరబడి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మద్దూరు మండలంలో ఖాళీ అయిన విద్యుత్ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గజ్వేల్ మండలం ఎంఆర్ఓకు వినతి పత్రం



నవతెలంగాణ-గజ్వేల్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని గజ్వేల్ మండలం ఎంఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ మాట్లాడుతూ గత 5,6 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.6,500 కోట్లకు పైగా స్కాలర్షిప్లను ఫీజు రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా స్కాలర్షిప్లను పెంచాలని విద్యార్థులకు స్కాలర్షిప్ల విడుదల చేయకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ నాయకులు, అనిల్, కౌశిక్, కార్తిక్, రాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన వహీద్ ఖాన్



నవతెలంగాణ-సిద్దిపేట

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని ఆయన నివాసంలో కలసి సన్మానం చేసినట్లు టీపీసీసీ మైనారిటీ నాయకులు మహమ్మద్ వహీద్ ఖాన్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మైనారిటీల సమస్యల వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపా రు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభివృద్ధి సంక్షే మానికి పాటు పడే ప్రభుత్వం, అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయ డం జరుగుతుందనీ తెలిపారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజలోకి తీసుకోని వెళ్లాలని సూచించినట్లు తెలిపారు.

అక్కెనపల్లి గ్రామంలో ఈజీఎస్ పనులు గుర్తింపు



నవతెలంగాణ-నంగునూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా ఎంపీడీఓ బి.లక్ష్మప్ప ఆదేశానుసారం వార్షిక ప్రణాళికలో భాగంగా మండలం అక్కన పల్లి గ్రామంలో ఒక ఫీడర్ ఛానల్, రెం డు భూమి చదును పనులు, ఒక పశువుల పాక, డ్రాగన్ ఫ్రూట్ తోట, ఒక ఫామ్ పాండ్ పనులు గుర్తించారు. ఆయిల్ ఫామ్, మామిడి తోటలకు ఎరువుల బిల్లుల చెల్లింపునకు సంబంధించి క్షేత్ర పర్యటన చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, సీనియర్ మేట్, రైతులు పాల్గొన్నారు.

రామకోటి రామరాజు కళాకారున్ని సన్మానించిన వివిధ సంఘాలు



నవతెలంగాణ-గజ్వేల్

అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా గత 30 ఏండ్ల నుంచి అనేక రకాల చిత్రాలను చిత్రిస్తున్న ప్రముఖ కళాకారుడు రామకోటి రామరాజును శుక్రవారం మహాలక్ష్మి వెంచర్లో కిరణం అసోసియేషన్, లయన్స్ క్లబ్ అసోసియేషన్, ఆర్యవైశ్య అసోసియేషన్, ఐవీఎఫ్ అసోసియేషన్, స్టీల్ సిమెంట్ అసోసియేషన్, సంఘాలు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 30 ఏండ్ల నుంచి పండుగ, పర్వదినాలలో, దేశ నాయకుల జయంతి, వర్ధంతి చిత్రాలను, భగవంతుని చిత్రాలను వేలాది, చిత్రాలను వేలాది, రకాలుగా చిత్రించిన ఘనత రామకోటి రామరాజు కళాకారునికే సొంతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంగునూరి సత్యనారాయణ, సిద్ది బిక్షపతి, మల్లేశం గౌడ్, దూబకుంట మెట్రాములు, అత్తెల్లి శ్రీనివాస్, జగ్గయ్యగారి శ్రీనివాస్, మర్యాల శ్రీనివాస్, అత్తెల్లి కిషన్, దూబకుంట ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సాయి కిరణ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తం చాలా అవసరమని అత్యవసరంగా రక్తం ఎక్కించిన ఒక్క రెండు ప్రాణమైన కాపాడవచ్చు అని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని సూచించారు. ఆపదలో ఉన్న రోగులకు రక్తం ఎక్కించిన ద్వారా ఒక రెండు ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతగా నిలుస్తారన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని తిరిగి కొత్త రక్తం పుడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవాని, నవ్య, క్యాష్ నర్సింగ్ సూపర్డెంట్ సువర్ణ, స్వరూప రాణి, హెడ్డు నర్సు ఉమా, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్, ఆఫీసర్ మోహన్ రాజ్, హెల్త్ అసిస్టెంట్ వాసుదేవ్, నర్సింగ్ ఆఫీసర్ నాగమణి, బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ ప్రణీత్, సాగర్, శివ, దేవేందర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం




నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని కొండాపూ ర్ గ్రామపంచాయతీ ఇంచార్జి పంచాయ తీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిని గ్రామస్తులు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాల యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కొండాపూర్ గ్రామంలో బతుకమ్మ, దసరా, పండుగకు కావలసిన కనీస సౌకర్యాలు రోడ్లు, వీధిలైట్లు, వాటర్‌కు సంబంధించిన వసతులు సకాలంలో ఏర్పాటు చేసి, పండుగ సజావుగా జరగడానికి కృషి చేసినందుకు అదేవిధంగా కొండాపూర్ శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవాలయం ముందు వాటర్ ట్యాంక్ వద్ద ప్రత్యేకంగా గేట్ వాల్ ఏర్పాటు చేపించి, గుడికి 24 గంటలు వాటర్ వచ్చే విధంగా ప్రత్యేక ఏర్పా టు చేయించినందుకు పంచాయతీ కార్యదర్శికి సన్మానం చేసినట్లు వారు తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదులో సవరణ చేయాలి

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు ఆన్లైన్ నమోదు చేసుకున్నాక ఓటర్ తన సర్టిఫికెట్లను తహసీల్దార్ కార్యాలయంలో సబ్మిట్ చేసే విధానాన్ని సవరణ చేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకున్న ఓటరు డిగ్రీ మేమో, ఆధార్, ఓటర్ ఐడీ, జిరాక్స్‌లపై గెజిటెడ్ సంతకం చేసుకుని తీసుకురావాలని అంశాన్ని తొలగించాలన్నారు. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన నిరుద్యోగులు, ఉద్యోగాలు చేసుకునే వారు జిరాక్స్‌లు తాహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఆన్లైన్ ప్రక్రియలోనే ఓటర్ నమోదు అయ్యేలా చూడాలన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

- మాజీ ఉపసర్పంచ్ పరశురాములు



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చెట్టుల ఎల్లారెడ్డి కుటుంబాన్ని మాజీ ఉపసర్పంచ్ పరశురాములు పరామర్శించారు. అనంత వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దీపంపల్లి కనకయ్య, వాసూరి రాములు, తంగళ్ళపల్లి బైరవచారి, పాలమాకుల అరుణ్ కుమార్, బాస బిక్షపతి, రెడ్డిపల్లి పద్మారెడ్డి, గంగయ్య, బీరయ్య పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రానికి చెందిన చేగురి రవి వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. పేద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న, సోసైటి చైర్మెన్ కోల రమేశ్ గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఆ బియ్యాన్ని బీఆర్ఎస్ నాయకులు దేవులపల్లి బిక్షపతి, బాలరాజు, ఐలయ్య, రాగీరు రవీందర్‌లు మృతుని కుటుంబానికి అందజేశారు.

గ్రామ పంచాయతీకి స్థల పరిశీలన



నవతెలంగాణ-అక్కన్నపేట

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం సేవాలాల్ మహరాజ్ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన సందర్భంగా తాత్కాలిక గ్రామపంచాయతీ ఆఫీస్ కోసం శుక్రవారం అక్కన్నపేట ఎంపీడీవో బానోతు జయరాం ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త గ్రామపంచాయతీ పరిధిలో మొక్కల పెంపకానికి సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గుగులోతు మోహన్ నాయక్, ఏపీవో ప్రభాకర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సతీష్, గోర్ సేనా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, గ్రామస్తులు , పాల్గొన్నారు.

మండలంలో జోరుగా బెల్టు దందా...!



- ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు విక్రయాలు
- పట్టించుకోని ఆబ్కారిశాఖ అధికారులు
- నెలవారీ మామూళ్ల మత్తులో అధికారులు
- పేరుకే కిరాణాలు..గుట్టుగా మద్యం వ్యాపారం

ప్రభుత్వ అనుమతి పొందిన మద్యం దుకాణాల యాజమానుల పుణ్యామాని మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ దుకాణాలు వెలసి మద్యం ఏరులై పారుతోంది. అర్ధరాత్రి మద్యం దుకాణాల్లో మద్యం దొరుకపోయినా మండలంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన మద్యం లభిస్తోంది. అబ్కారీ శాఖ అధికారుల అండదండలు మద్యం దుకాణాల యాజమానులకు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ దుకాణాల వల్ల ప్రభుత్వ అనుమతి పొందిన మద్యం దుకాణాల యాజమానులు, అబ్కారీ శాఖాధికారులు, బెల్ట్ దుకాణాల నిర్వహకులే ఆర్థికంగా బలపడుతున్నారని, చిట్టచివరకు కూలీ నాలి చేసుకునే సామాన్యులే బలవుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల పన్నులతో వేతనాలు అందు కుంటున్న అధికారులు మామూళ్లతో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారికి సామాన్యుల పాపం తగలకుండాపోదని మహిళలు శాపనార్థాలు పెడుతున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతి కలిగిన రెండు వైన్ షాపులున్నాయి. మండల పరిధిలోని అయా గ్రామాల్లో బెల్ట్ దుకాణాల నిర్వాహకుల దూకుడు మామూలుగా లేదు. ఉదయం 5 గంటలకే మొదలై రాత్రి ఒంటిగంట వరకు బెల్ట్ దుకాణాల్లో మద్యం లభించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రభుత్వ అనుమతితో నడిచే మద్యం దుకాణాలు నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు కొనసాగుతాయి. బెల్ట్ దుకాణాల్లో మాత్రం నిరంతరం మద్యం లభించడం గమనార్హం. గ్రామాల్లోని బెల్ట్ దుకాణాల్లో ఏ మధ్య రాత్రి అయినా తలుపు తట్టితే క్షణం ఆలస్యం లేకుండా ఏటీఎం లాగా కావాల్సిన మద్యం లభిస్తుంది.

పేరుకే కిరాణ దుకాణాలు..అమ్మేది మద్యం..!

మండలంలోని అయా గ్రామాల్లో కొంతమంది పేరుకే కిరాణ దుకాణాలు నిర్వహిస్తూ అంతర్గతంగా మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు మద్యం దుకాణాల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి ఇష్టారీతిన బెల్ట్ దుకాణాలకు ఆజ్యం పోస్తున్నారు. బెల్ట్ దుకాణాల్లో మద్యం అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకున్నప్పటికీ రాత్రనక పగలనక మద్యం దొరుకుతుండడంతో మద్యం ప్రియులు మద్యాన్ని విపరీతంగా తాగుతూ మద్యం మత్తులో కుటుంబాల్లో చిచ్చు పెడుతోంది. అయా గ్రామాల్లో యువత, మద్యం ప్రియులు మత్తులో నానా రభస సృష్టిస్తున్నారని, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామాల్లోని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ దుకాణాల వల్ల ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతోందని ఆవేదన చెందుతున్నారు.

సంసారాల్లో మద్యం చిచ్చు

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం కారణంగా పచ్చని సంసారాల్లో చిచ్చు చెలరేగుతుంది. గ్రామాల్లో అధికంగా బెల్ట్ దుకా ణాలు నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల కనుసన్నల్లోనే బెల్టు దుకాణాలు..?

మండల వ్యాప్తంగా ప్రతి నెల బెల్ట్ షాపుల ద్వారా లక్షల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. మద్యం దుకాణాల యజమా నులు ఆబ్కారిశాఖ అధికారుల అండదండలతో గ్రామ, గ్రామాన మద్యం దుకాణాలను తలపించేల బెల్ట్ దుకాణాలను ప్రోత్సహిస్తూ దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





అధిక ధరలకు విక్రయాలు..

మండల కేంద్రంలోని మద్యం దుకాణాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విక్రయాలు జరగాల్సి ఉండగా మద్యం షాప్ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్ షాపులకు విక్రయించడంతో మద్యం ప్రియులు బెల్ట్ దుకాణాలను ఆశ్రయించి మరింత అధిక ధరలకు మద్యాన్ని కొనుగోలు చేసేలా మద్యం దుకాణాల యజమానులు ప్లాన్ చేశారు. ఈ ప్లాన్ వర్కౌట్ అవడంతో మండలంలో మద్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. మందుబాబుల జేబుకు చిల్లు పడుతుంది. ఇంత దందా జరుగుతున్నా సంబంధిత అధికారుల దృష్టికి రావడం లేదా..? వచ్చిన చర్యలు తీసుకోవడం లేదా..?అంటూ ప్రజలు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. బెల్ట్ దుకాణాల వల్ల సామాన్యుల కుటుంబాలు విచ్చిన్నమవుతున్నాయని మా పాపం మద్యం దందా చేసే యాజమానులు, దందాను అరికట్టలేని అధికారులకు తాకుతుందని మహిళలు శాపనార్థాలు పెడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పల్లెల్లో జరుగుతున్న బెల్ట్ జోరు దందాను నియంత్రించి బెల్ట్ దుకాణాలను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-కొండపాక

వెలికట్ట గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలపైన పార్టీ శాఖ నిరంతరం పోరాడాలని జనగామ రోడ్డు నుంచి వెలికట్ట, ఆరేపల్లి మీదుగా ఈ రెండు గ్రామాల మధ్యన మూడు కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి ఈ రెండు గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వెలికట్ట పార్టీ గ్రామ శాఖ 4వ మహాసభ కొమురవెళ్ళి కనకయ్య అధ్యక్షతనలో జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ జెండాను గోపాలస్వామి, దొమ్మట(రోడ్డ) బెల్లమయ్యలు ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా వెలికట్ట నుంచి రాజీవ్ రహదారి మట్టి రోడ్డు ఉండడం వల్ల వర్షాలకు పూర్తిగా గుంతల మాయమై వాహనాలు నడిచే పరిస్థితి లేదని చిన్న వర్షానికి బురదమయం అయిపోతున్న ఈ రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టి దీనిని బీటీ రోడ్డుగా మార్చాలని, వ్యవసాయ మార్కెట్ కోనుగోలు కేంద్రం లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మార్కెటుకు కావల్సిన స్థలం ఉందని చదును చేసి వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. ఊరు చేరువులోకి వచ్చిన నీరు వచ్చినట్లు వెనుక గండి పడి నీరు వృద్ధ పోతున్నాయని పత్రిక ముఖంగా అనేకసార్లు తెలియజేస్తున్న ప్రభుత్వంగాని, అధికారులుగాని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సీపీఐ(ఎం) ఇతర గ్రామాల ప్రజలను కూడగట్టి అభివృద్ధి విషయంలో ఒక్కటై పోరాటాలకు మద్దతు ఇవ్వాలని పెద్ద ఎత్తున ప్రజలు పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సీపీఐ(ఎం) కార్యకర్తలు వెలికి తీసి సమస్యల సాధన కోసం కృషి చేయాలని, జిల్లా కమిటి సభ్యులు మండల కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని త్వరితగతిన ఒక్కొక్కటిగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టే విధంగా రైతులు ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు సమరశీల పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వెలికట్ట గ్రామ పార్టీ శాఖ నూతన కార్యదర్శిగా తిరిగి కొమురయ్య ఎన్నుకోవడం జరిగింది. పార్టీ గ్రామ సోషల్ మీడియా బాధ్యునిగా కొమురవెళ్ళి కనకయ్యను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో మూడు తీర్మానాలు ఏగ్రీవంగా చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు ముడోజు కనకాచారి, తటోజు రవీంద్ర చారి, కొమరవెల్లి కనకయ్య, పార్టీ నాయకులు, అమ్ముల కనకయ్య, అమ్ముల పరుశరాములు, దొమ్మాట బెల్లమయ్య, ఎర్రబోయిన చంద్రయ్య, పెరుగు కొమురయ్య, యాదయ్య, జంకిటి కనకయ్య, అమ్ముల బాల్ లక్ష్మి, బర్మ భారతి, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

రాజీవ్ రహదారిపై ప్రమాదాల నివారణ చర్యలు



నవతెలంగాణ-కొండపాక

మండలం దుద్దెడ టోల్గేట్ నుంచి వంటిమామిడి వరకు రాజీవ్ రహదారిపై ప్రమాదాల ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలను పోలీసులు చేపట్టారు. శుక్రవారం గజ్వేల్ డివిజన్‌లోని కుకునూరు పల్లి, గజ్వేల్, గౌరారం, ములుగు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న రాజీవ్ రహదారి పరిధిలోని దుద్దెడ టోల్గేట్ నుంచి వంటిమామిడి చౌరస్తా వరకు వరకు ఉన్న 30 బ్లాక్ స్పాట్‌ను (ప్రమాదాలు జరిగే ప్రదేశాలను) గుర్తించి పరిశీలించారు. గజ్వేల్ ఇన్ స్పెక్టర్ సైదా, తొగుట సీఐ లతీఫ్, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, సిద్దిపేట హెచ్ కేఆర్‌డీజీయం విజయభాస్కర్ రెడ్డి, రవి, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు కలసి సందర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షించారు. సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ హెచ్‌కేఆర్, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ అధికారుల సమన్వయంతో థర్మో ప్లాస్టిక్ పెయింట్స్, హజ్జాడ్ మార్కర్, రేడియం స్టెడ్స్, బ్రింగ్ లెటర్స్, సైనింగ్ బోర్డ్స్,వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలు పడడంతో వాటిని పూడ్చడం జరుగుతుందన్నారు. మెయిన్ రోడ్‌కు వచ్చే అప్రోచ్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజీవ్ రహదారిపై ఇతర రోడ్లలో కార్నర్స్ వద్ద చెట్ల కొమ్మలు ఏపుగా పెరగడం వలన దగ్గరికి వచ్చే వరకు వాహనాలు వచ్చేవి కనబడుట లేదని పెరిగిన కొమ్మలను తీసేస్తామన్నారు. స్పీడ్ లేజర్ గన్ ద్వారా వేగ నియంత్రణ చర్యలు చేపడతామని తరచుగా వాహనాలు తనిఖీ చేయు మద్యం సేవించిన వారికి అతి వేగంగా వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చున్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలో గత ఆరేండ్లుగా బకాయిలు ఉన్న రూ.8,243 కోట్లు పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట తహసీల్దార్ ఆఫీసు ముందు శుక్రవారం ధర్నా నిర్వహిం చారు. అనంతరం తహసీల్దార్ సలీంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధర్నాకి విద్యార్థులు స్వచ్ఛంధగా తరలివచ్చారని అన్నారు. రాష్ట్రంలో ప్రజాపా లన తెచ్చామ ని, చేస్తున్నమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత 6 యేండ్లు బకాయిలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేయలేదని, కాంగ్రెస్ ఫీజులు కోసం అసెంబ్లీలో ధర్నా చేసిందని, నేడు అదే కాంగ్రెస్ ఫీజులు విడుదల చేయమంటే పోలీసులతో అణిచివేత చర్యలకి దిగుతుందని అన్నారు. రాష్ట్రం లో తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని బకాయిలు విడుదల చేయాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి పిలుపుని స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో కనీస సదుపాయాలు కరువు

- విద్యార్థుల ఉసురు తలుగుతుంది
- తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగగారి ప్రీతం



నవతెలంగాణ-గజ్వేల్

దళిత విద్యార్థులు విద్యాబోధన పొందుతున్న పాలిటెక్నిక్ కళాశాలలో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు పనిచేసి కనీసం మౌలిక సదుపాయాలని కేసీఆర్ కల్పించలేకపోయారని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగ గారి ప్రీతం విమర్శించారు. శుక్రవారం పాలిటెక్నిక్ కళాశాలలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులు మంత్రులతో మాట్లాడినట్లు వారి వారి బడ్జెట్ నుంచి నిధులు మంజూరు చేయించి గజ్వేల్ పాలిటెక్నిక్‌లో అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామ న్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి బాల వికాస్ సమస్త ద్వారా పరిష్కారం చేస్తున్న మన్నారు. విద్యార్థులకు రావలసిన ఫీజులు. విద్యార్థులకు లైబ్రరీలో ఎలాంటి పుస్తకాలు లేవని, కళాశాల చుట్టూ స్ట్రీట్ లైట్లు లేవని, క్రీడలకు సౌకర్యాలు లేవని వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. పాలిటెక్నిక్ కళాశాల రూపురేఖలు మారు స్తామని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, మార్కెట్ డైరెక్టర్ నరసిం హారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సమీర్, శేఖర్ గుప్తా, పార్టీ నాయకు లు నక్క రాములు గౌడ్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, అంజనేయులు, జహీర్, వహీద్ పాల్గొన్నారు

బ్లాక్ మెయిల్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

- బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంకు చెందిన కాంగ్రెస్ నాయకులు బ్లాక్మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వాన్ని పార్టీని అడ్డం పెట్టుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వర్గల్ మండల కేంద్రానికి ఇండస్ట్రియల్ పార్కు వద్ద నుంచి కాంగ్రెస్ ముఖ్య నాయకులు డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో మంజూరైన రూ.170 కోట్లు వెంటనే మంజూరు చేయించాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఇండస్ట్రీ ఏర్పాటు చేస్తానంటే ఎకరాకు రూ.50 లక్షలు ఇవ్వాలని దీక్షలో కూర్చుని డిమాండ్ చేసిన నాయకులు ఈరోజు ఏమి మాట్లాడుతున్నారో ఒక్కసారి ఆలోచించాలన్నారు. నియోజకవర్గంలో రియల్ వ్యాపారులు ప్లాట్లు చేసుకున్న డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారం అడ్డం పెట్టుకొని అడ్డమైన పనులు చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి పేదలంటే ఇష్టం లేదని మూసీ నదిని రియాల్టాలకు అప్పగిస్తున్నట్లు ఆరోపించారు.

మాలల మహా పాదయాత్రకు హాజరైన హుస్నాబాద్ నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో శుక్రవారం భద్రాచలంలో ప్రారంభమైన మాలల మహాపాదయాత్ర కార్యక్రమానికి హుస్నాబాద్ మాల మహానాడు నాయకులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభు త్వం దళితుల ఐక్యతను దెబ్బతీసి వారిని విభజించి రాజ్యాధి కారం వైపు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. రాజ్యాం గ విరుద్ధమైన తీర్పులు ఇప్పించి రాజ్యాంగ బద్ధంగా నడవాల్సిన వ్యవస్థలను అవమాన పరుస్తున్నారని ఆరోపిం చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహా పాదయాత్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి వెన్న రాజు, నియోజకవర్గ కన్వీనర్ ఆర్ కిశోర్, జిల్లా ఇంచార్జి జాల శ్రీని వాస్, జిల్లా నాయకులు సొల్లు రాజు, పాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం యూత్ జిల్లా అధ్యక్షులుగా కాశెట్టి పాండు



నవతెలంగాణ-చేర్యాల

మున్నూరుకాపు సంఘం యూత్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా చేర్యాల మండలం గుర్జకుంట గ్రామానికి చెందిన కాశెట్టి పాండును నియమించారు. ఈ విషయాన్ని మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు నాయకం మల్లయ్య వెల్లడించారు. హైదరాబాద్ బర్కత్పురలో ఈ నెల 20 న జరిగిన రాష్ట్ర మున్నూరుకాపు మహాసభల్లో రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య, రాష్ట్ర అపెక్స్ కౌన్సెల్ మెంబర్ వి. ప్రకాశ్ నియామక పత్రాన్ని పాండుకు అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం పాండు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మున్నూరుకాపు యువతను ఏకతాటిపై తీసుకు వచ్చి కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన జిల్లా మున్నూరుకాపు అధ్యక్షు లు, రాష్ట్ర అధ్యక్షులు, అపెక్స్ కౌన్సిల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

పాలిటెక్నిక్‌లో విద్యార్థులతో బసచేసిన ప్రీతం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు గురువారం ఉదయమే పాలిటెక్నికళాశాలకు చేరుకున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగగారి ప్రీతం రోజంతా విద్యార్థులతోనే గడిపారు. విద్యార్థుల భోజనం ఇతర సౌకర్యాలను తెలుసుకున్నందుకు గురువారం రాత్రి పాలిటెక్నిక్ కళాశాలలోనే బస చేశారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో పాటు ఆయన కళాశాలనే విద్యార్థుల మధ్యన బస చేశారు. విద్యార్థుల నుంచి అనేక సమస్యలను బస ద్వారా తెలుసుకున్నారు. కళాశాలలో సుమారు 500 పైగా విద్యార్థులు ఉండగా ప్రస్తుతం 250 మంది విద్యార్థులు కళాశాలలో విద్యాభ్యాసం పొందుతున్నారు. మిగతా విద్యార్థులు ఇతర ప్రాంతాలకు కోచింగ్ వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా తెలుసుకున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సోసైటి చైర్మెన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం పాలమాకుల సోసైటి ఆధ్వర్యంలో బద్దిపడగ, జే.పీ. తాండా, అప్పలాయ చెరువు, మగ్దుం పూర్, నాగరాజుపల్లి గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320లు, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2300లు మద్దతు ధర అందజేయడం జరుగుతుందని తెలిపారు. సన్న రకాలకు ప్రత్యేకంగా బద్దిపడగ గ్రామంలో కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొనా న్నరు. సన్నాలకు అదనంగా రూ.500లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండ ల తహసీల్దార్ జి.సరిత, కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రా ర్ సతీష్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం, తాజా, మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్, డైరెక్టర్లు చంద్రమౌళి, జూంలాల్, శ్రీశైలం, శ్రీనివాస్, ఏఈఓలు రేఖ, పవన్, రమ్య, హమాలీ లు, రైతులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 26 అక్టోబర్ 2024 | www.navatelangana.com

రక్షణ చట్టాల గూర్చి అవగాహన



నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు బాలికలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు గుడ్ టచ్ బాడ్ టచ్, సోషల్ మీడియా సెల్ ఫోన్ తదితర అంశాల గూర్చి చేర్యాల సీఐ ఎల్.శ్రీను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ ఎల్. శ్రీను, మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బాలికల, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి. అనే అంశాల గురించి, డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాల గూర్చి, సోషల్ మీడియా వల్ల జరిగే లాభ నష్టాల గూర్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఆపద సమయంలో వెంటనే డయల్ 100, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపకులు, హుస్నాబాద్ డివిజన్ షీటీమ్ బృందం సైదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

ఏటీసీ సెంటర్ పరిశీలించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. టీజీఐఐసీ నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు. సెంటర్ నిర్ణిత కాల వ్యవధిలో పనులు త్వరగా పూర్తయ్యేలా కాంట్రాక్టర్‌కు తెలపాలని ప్రిన్సిపల్ వెంకటరమణకి తెలిపారు. నూతన అడ్మిషన్ల గుర్చి అడగ్గా పలు విభాగాల్లో 170సీట్లకు గాను 110మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారని అందులో ఈరోజు కంప్యూటర్ బేసిడ్ విభాగంలో లేజర్ కటింగ్-3డి ప్రింటింగ్ విభాగం చేరిన విద్యార్థునులకు అడ్మిషన్ పత్రాలు అందజేశారు. అనంతరం పిఎం విశ్వకర్మలో క్రితం బ్యాచ్ విద్యార్థులు చెక్కతో తయారు చేసిన మినియెచర్లను చుస్తు మైమరిచిపోయారు. కలెక్టర్ వెంట గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్, కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రైతుల సమస్యలే ఆసరగా.. జోరుగా జీరో దందా..!

- సిండికేట్ గా దళారుల దోపిడీ
- సర్కార్ ఆమ్దానికి గండి..
- కన్నెత్తి చూడని ప్రభుత్వ శాఖలు



నవతెలంగాణ- దుబ్బాక

వరి కోతలు ప్రారంభమవుతున్న వేళ.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడిప్పుడే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుంది. పండించిన వరి ధాన్యాన్ని కోసీ కోయకముందే, కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకముందే కొందరు వ్యాపారస్తులు, దళారులు రైతుల పొలాల వద్దే కాపు కాచుకుని కూర్చుంటున్నారు. సిండికేట్ అయ్యి భారీ మోసానికి పాల్పడుతున్నారు. పచ్చివడ్లు, తడిసిన ధాన్యాన్ని రైతుల పొలాల వద్దే అడ్డికి పావుసేరు లెక్కన తక్కువ ధరకే కొని నిండా ముంచేస్తున్నారు. ఈ దందా సిద్దిపేట జిల్లా దుబ్బాకలో 'మూడు పూలు-ఆరు కాయలు' అన్న చందంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా కొనసాగుతోంది. ఇలా కొనుగోలు చేసిన పచ్చి ధాన్యాన్ని పక్క రాష్ట్రాలకు లారీల్లో తరలిస్తూ భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నట్లు దుబ్బాకలో జోరుగా చర్చ జరుగుతుంది. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకుంకుండా దళారులు ఈ జీరో దందా వ్యాపారాన్ని సాఫీగా కొనసాగిస్తున్నా.. ఏ శాఖ అధికారులు కూడా కన్నెత్తి చూడడం లేదు.

దళారులకు కలిసొస్తున్న ప్రకృతి వైపరీత్యాలు

సరిగ్గా వరి కోతలు ప్రారంభమై మార్కెట్‌లోకి తెచ్చి అమ్ముకుందామన్న సమయంలోనే అకాల వర్షాలు, ఈదురు గాలులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. ఇది దళారి వ్యాపారస్తులకు కలిసి వస్తుంది. కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ ధాన్యం సేకరణ ప్రక్రియ నేటికీ ప్రారంభం కాలేదు. రైస్ మిల్లులను కేటాయించకపోవడం వల్లే కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతుందని తెలుస్తోంది. మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం రాశులు, ఆరబోసిన ధాన్యం అకాల వర్షాలతో తడిసి ముద్ద కావడం, కొంతమేర వర్షపు నీటిలో కొట్టుకుపోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది.ఇదే అదునుగా కొందరు దళారులు, వ్యాపారస్తులు పక్కా ప్లాన్‌తో సిండికేట్ అయ్యారు. రైతుల సమస్యలనే ఆసరా చేసుకుంటున్నారు. జోరుగా జీరో దందాకు తెగబడుతున్నారు.

సిండికేట్ అయ్యి రైతుల్ని నిలువు దోపిడీ

దుబ్బాక మున్సిపల్‌తో పాటు మండలంలో కొంతమంది దళారులు, వ్యాపారులు సిండికేట్ అయ్యారు. తడిసిన, పచ్చిధాన్యం, రవాణా, హమాలీ ఖర్చులు పేరిట అమాంతం ధరలు తగ్గించి క్వింటాల్ కు రూ.1800 నుంచి రూ.1900 చెల్లిస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఓవైపు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ఆలస్యం అవ్వడం, ఒకవేళ చేసినప్పటికీ ప్రభుత్వ నిబంధనలు కఠినంగా ఉండడంతో రైతులకు తాము పండించిన ధాన్యాన్ని విక్రయించడం గగనంగా మారింది. ఈ కారణాలను దళారీ వ్యాపారులు ఆసరాగా చేసుకుని మార్కెట్‌లో సిండికేట్‌గా ఏర్పడి పెద్ద ఎత్తున జీరో దందాను కొనసాగిస్తున్నారు. దీంతో ధాన్యం కొనుగోలు, సేకరణ ప్రక్రియ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన రూ.లక్షల ఆదాయాన్ని ఈ దళారులు కొల్లగొడుతున్నారు.

ఇష్టముంటే అమ్ముకో లేకపోతే తీసుకపో

తమ మిల్లుకు తెస్తే పచ్చి, తడిసిన వడ్లు అయినా సరే ఎలాంటి ధాన్యాన్నైనా కొంటామని చెబుతూ కొంతమంది దళారి వ్యాపారస్తులు రైతులకు నమ్మబలుకుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రక్రియ ఆలస్యం కావడం, అకాల వర్షాలు కురవడంతో తమ ధాన్యం నష్టపోవడం వంటి పలు కారణాలచే చాలా మంది రైతులు దళారులనే ఆశ్రయిస్తున్నారు. తీరా అక్కడికి వెళ్లాక గింజ నలుపుగా ఉందని, తేమగా ఉందని, పొళ్ళు ఉందని, తడిసిందని ఇలా పలు సాకుల్ని చూపిస్తూ రైతుల్ని మోసం చేస్తున్నారు. క్వింటాల్ ధాన్యానికి రూ.1800 నుంచి రూ.1900 రేటు కడుతున్నారు. 70 కిలోల పరిమాణం గల గన్ని బ్యాగులో కూడా మూడు నుంచి నాలుగు కిలోల చొప్పన కోత విధిస్తున్నట్లు సమాచారం. ఇన్ని షరతులకు ఒప్పుకుంటేనే తాము చెప్పిన రేటు కట్టిస్తామని తెగేసి చెప్తున్నారు. 'ఇష్టముంటే అమ్ముకోండి లేకపోతే వెళ్లిపోండి' అని దబాయిస్తున్నట్లు పలువురు రైతులు వాపోతున్నారు. తెచ్చిన ధాన్యానికి ట్రాక్టర్ కిరాయిలు మీద పడడం, ఆశించిన గిట్టుబాటు ధర లభించకపోవడం, సమయము వృధా అవుతోందని రైతులు వేదన చెందుతున్నారు. ఇంతదాకా వచ్చి ఇక చేసేదేమీ లేక ఆ వ్యాపారులు చెప్పిన రేటుకే ఒప్పుకొని అడ్డుకి పావుసేరు లెక్కన తమ ధాన్యాన్ని అమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దళారీ వ్యాపారస్తులకు కొంతమంది బడా నాయకుల సహకారం, అధికారులు కూడా చూసీ చూడనట్లు ఉండడంతో ఈ జీరో దందా జోరుగా, సాఫీగా నడుస్తోంది.

నిండా మునుగుతున్నాం



మాది దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట పదో వార్డు. నాకున్న 10 ఎకరాలతో పాటు మరో 10 ఎకరాలు కౌలుకు తీసుకొని వరి ధాన్యాన్ని పండించాను. వారం రోజుల కిందట 15 ట్రాక్టర్ల ట్రిప్పుల దాన్యాన్ని దుబ్బాక లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఏర్పాటుచేసిన పీఏసీఎస్ కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చాను. అధికారులు నేటికీ తెరవలేదు. రైస్ మిల్లులను కేటాయించకపోవడం వల్లే కొనుగోలు ప్రక్రియ చేపట్టడం లేదని చెబుతున్నారు. మరోవైపు అకాల వర్షాలు కురవడంతో ధాన్యం తడిసి ముద్దవడమే కాకుండా మురికి కాల్వ పాలవుతుంది. నిండా మునుగుతున్నాం. ఇప్పటికే ఈ వర్షాల వల్ల తాను 5 క్వింటాళ్ల ధాన్యాన్ని నష్టపోయాను. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి.

\- రైతు పెంబర్తి శ్రీశైలం

పోలీస్ గృహాలు గురుకుల నిర్వహణకు అనువు

- జిల్లా పాలనాధికారి మను చౌదరి



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ పోలీస్ స్టేషన్ ముందు ఉన్న పోలీస్ గృహ సముదాయాలు సోషల్ వెల్ఫేర్ ఎస్సీ గురుకుల పాఠశాల కళాశాల నిర్వహణకు అనువుగా ఉన్నాయని, ప్రభుత్వ సమీకృత కార్యాలయ భవన నిర్మాణ పనులు సంబంధిత అధికారులు వెంటనే పనులు పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి మను చౌదరి, జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఆదేశించారు. శుక్రవారం జిల్లా పాలనాధికారి మను చౌదరి జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆయా శాఖల ఉన్నత అధికారులతో కలిసి మర్కుక్ పోలీస్ స్టేషన్, పోలీస్ బ్యారెక్స్, సమీకృత కార్యాలయ భవనాల నిర్మాణ పనులు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పోలీస్ స్టేషన్‌లో ఆవరణ, రిసెప్షన్, రైటర్ రూమ్, స్టాఫ్ రూమ్, లాకప్, ఎస్ఐ రూమ్, లౌంజ్ రూమ్, జిమ్ రూమ్, స్టాఫ్ రెస్ట్ రూమ్, తదితర ప్రదేశాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ముందున్న పోలీస్ గృహ సముదాయ భవనాలను, సమీకృత కార్యాలయాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్‌కి సంభందించిన గృహ సముదాయంలో ఉమెన్ బారెక్స్, మెన్ బారెక్స్, స్టాఫ్ క్వార్టర్స్ గదులతో పాటు అదనంగా కావలసిన ఇతరత్రా పనులు చేసి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్‌కు అందించడానికి వారి యొక్క రిక్వైర్మెంట్ ఎం కావాలో తెలుసుకోవడానికి జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పరిశీలించామని అన్నారు. కొండపాక మండలంలోని అద్దె భవనం లో ప్రస్తుతం కొనసాగుతున్న రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ పర్మనెంట్‌గా దాదాపు 600 మంది విద్యార్థులతో నడపడానికి కావాల్సిన వసతులు అందించి త్వరలోనే ఇక్కడికి మార్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ వెల్ఫేర్ వాళ్ల కోరిన విధంగా టాయిలెట్లు, సంపు నిర్మాణం, మిగిలిన రిక్వైర్మెంట్ ఏమైనా ఉన్నా ఇంజనీర్ డిపార్ట్మెంట్ వారికి త్వరగా ఎస్టిమేట్ వెసి వర్క్ కంప్లీట్ చేయవలసిందిగా తెలియజేశామని, సమీకృత కార్యాలయాల కాంప్లెక్స్, పోలీస్ స్టేషన్, గెస్ట్ హౌస్‌లను వాటికి కావాల్సిన బెస్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో కుడిన డెవలప్మెంట్‌ను అందించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉన్న సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. అనంతరం పాములపర్తి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వివరాలను మర్కుక్ తహసీల్దార్ ఆరిపాను అడిగి సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, గజ్వేల్ ఆర్డివో బన్సీలాల్, సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి ప్రత్యూష, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపల్ సవిత, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సీసీఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, మర్కుక్ ఎస్ఐ దామోదర్, ఎంపీడివో అఫ్జలుద్దీన్, ఎంపీవో రాజలింగం, ఆర్ఐలు శ్రీధర్, యాదగిరి, కస్తూర్బా ఎస్ వో భాగ్యలక్ష్మీ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది, తదితరులున్నారు.

సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాదే

- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదేనని, ఒక్క పైసా ఎవ్వరికి ఇవ్వొద్దని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో శుక్రవారం చేర్యాల పట్టణం, చేర్యాల, కొమురవెల్లి, దూలిమిట్ట మండలాలకు చెందిన 64మంది లబ్ధిదారులకు రూ.17లక్షల 94 వేల 500 సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయంలో పదేళ్ల సీఎం సహాయ నిధి ఎక్కువ శాతం ఇచ్చామని, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం మాత్రం కొంత శాతమే ఇస్తుందని ప్రభుత్వాన్ని ఎక్కువ శాతం ఇవ్వాలని కోరుతామని తెలిపారు. 10నెలలో ఇప్పటివరకు 700 చెక్కులు ఇప్పించడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడు దరఖాస్తు చేసుకున్న 450 సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పించామని, మిగితావి ఎమ్మెల్యే గా ఇప్పిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మాజీ ఎంపీపీ కరుణాకర్, కొమురవెల్లి మాజీ జెడ్పీటీసీ సిలివేరు సిద్ధప్ప, బీఆర్ఎస్ చేర్యాల, కొమురవెల్లి మండలాల అధ్యక్షులు అనంతుల మల్లేశం, గీస బిక్షపతి,చేర్యాల పట్టణ అధ్యక్షులు ఎం.నాగేశ్వ రరావు, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జింకల పర్వతాలు యాదవ్, గదరాజు చందు, యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధనతోనే చేర్యాల అభివృద్ధి సాధ్యం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా సాధించుకున్న నాడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, డివిజన్ సాధన కోసం జరిగే పోరాటంలో సీపీఐ(ఎం) శ్రేణులు ముందుండాలని ఆ పార్టీ చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. మండల పరిధిలోని తాడూరు గ్రామంలో శుక్రవారం గ్రామ సీపీఐ(ఎం) శాఖ మహాసభ నూకల కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో వెంకట మావో, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగ కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత పదేండ్లుగా చేర్యాల ప్రాంతం ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని, పాలకులు కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం వహిస్తూ చేర్యాల ప్రాంతం పై ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించారని అన్నారు. ఇప్పటికైనా అధికార కాంగ్రెస్ వెంటనే చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, జేఏసీ పేరుతో కాలయాపన చేస్తే తమ పార్టీ శ్రేణులు సహించరని చేర్యాల ప్రాంత ప్రజలను పెద్ద ఎత్తున ఏకం చేసి కలిసొచ్చే మిత్రులు, ప్రజా సంఘాలతో, ప్రాంత అభివృద్ధిని కోరే మేధావులు, ప్రగతి కోరే మిత్రులను కలుపుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. డివిజన్ ప్రకటించేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని, డివిజన్ అంశాన్ని కాలయాపన చేయాలని చూస్తున్న అధికార పార్టీ నాయకుల కళ్ళు తెరిపిస్తామన్నారు. మహాసభలో నూతనంగా పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా ఈరి సిద్దయ్య, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జిగా నూకల మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, మల్కని ఎల్లయ్య, నర్ర కృష్ణారెడ్డి, చెరుకు సాయిలు, రాజన్నల భాస్కర్, చెరుకు యాదగిరి, దొండకాయల నరసయ్య, నూకల లింగం, బండి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

- పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులైనని పీఆర్‌టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి అన్నారు. విపంచికళా నిలయంలో పీఆర్‌టీయూ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన నూతన ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనా విద్యా సదస్సు జరిగింది. జిల్లా శాఖ అధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహించారు. సభకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కొఠారి చెప్పినట్లు దేశ భవిష్యత్తు పార్లమెంటుగాలో కాదు, తరగతి గదిలోని నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని, దానికోసం అంకితభావంతో ఉపాధ్యాయుల కృషి చేయాలని, యువత ఉపాధ్యాయ రంగం వైపు చూపు పెట్టి రావడం హర్షణీయమని తెలిపారు. తాను గత 25 ఏండ్లుగా పీఆర్టీయూ సంఘంలో నాయకునిగా, కార్యకర్తగా పనిచేస్తున్నానని, నిస్వార్థంగా ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులు విద్యార్థులకు సేవలు అందిస్తున్నానని, కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలి పీఆర్టీయూ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీరంతా ఆశీర్వదించాలని ఉపాధ్యాయులను కోరారు. వీఎంఆర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం, పేద విద్యార్థులకు వస్తువులు అందిస్తూ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వచ్చే ఆరేండ్ల నిధులతో కేవలం పాఠశాలలకే ఖర్చు చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా నియమాకమైన ఉపాధ్యాయులను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటరా జం, లక్కిరెడ్డి విజయ శుభాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఆస లక్ష్మణ్, నర్ర భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఐక్యతతోనే రెడ్డి సంఘాల సమస్యలకు పరిష్కారం

- రెడ్డి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

రెడ్డిలకు ఎదురవుతున్న సమస్యలు ఐక్యతతోనే ఉండి పరిష్కారించుకోవాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు శివారులోని లావణ్య గార్డెన్‌లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా దొంగల బాపురెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొ న్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా కడారి మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోకల శ్రీనివాస్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా నక్కల బుచ్చిరెడ్డి, ఉపా ధ్యక్షులుగా ఆరుట్ల బాపిరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా కొండి రాజా ెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పన్యాల మనోహర్ రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్గా కేతిరెడ్డి దేవేందర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. కార్యవ ర్గానికి రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ రెడ్డి నియమక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంది తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మాని లింగారెడ్డి, పన్యాల మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం పనులను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ చట్టం పనులను ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధి హామీ చట్టం రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ కృష్ణమూర్తి కోరారు. ఈ సందర్భంగా మండలంలోని ధర్మారం, లద్నూర్, గ్రామాల్లో 2025-26 ఏడాదిలో జరిగే పనులను ఎంపిక చేసిన ప్రదేశాలకు వెళ్లి నేరుగా రైతులతో ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో పనుల గుర్తింపు పై ఫీల్డ్ విజిట్‌కు వచ్చినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల వివరాలపై రైతులతో నేరుగా పనులు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో అడిగి తెలుసు కున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శివాజీ, లైజన్ ఆఫీసర్ నూరుద్దీన్, ఎంపీడీవో రామ్మోహన్, ఈసీ పరశురాం, టీఏలు దేవేందర్, శ్రీనివాస్, వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శులు అనిత, వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవనాన్ని సందర్శించిన గ్రంథాలయ జిల్లా చైర్మెన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రంథాలయ భవనానికి మరో రూ.30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని వాటితో త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి త్వరలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా గజ్వేల్, దుబ్బాక, మీరుదొడ్డిల్లో కూడా గ్రంథాలయాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుం టున్నామ న్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థుల కు, సాహితీ వేత్తలకు గ్రంథాలయాలు అన్ని విధాలుగా ఉపయో గపడేలా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాల కతీ తంగా ప్రతి ఒక్కరూ, రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, మేధా వులు గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

పట్టణాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్లు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో ఇంటింటి చెత్త సేకరణ, చెత్తను వేరు చేయుట, తడి చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చడం వంటి అంశాలను 12 పురపాలక సంఘాల కమిషనర్లు శుక్రవారం సిద్దిపేటలో పరిశీలించారు. పట్టణంలో కమిషనర్లు మొక్కలను నాటారు. బుస్సాపూర్ లోని రిసోర్స్ పార్క్ లోని బయోగ్యాస్, బయోమైనింగ్, ఇన్సినరెటర్ నిర్వహణ పరిశీలించారు. మేకలను, గొర్రెలను వధించే స్లాటర్ హౌజ్ నిర్వహణను పరిశీలించారు. డీఆర్‌సీసీలో చెత్తను వేరు విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-సిద్దిపేట

మహిళా సాధికారిక విభాగం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, స్ఫూర్తి లయన్స్ క్లబ్ సహకారంతో కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టార్ హాస్పిటల్ ప్రముఖ ఆంకాలజిస్టులు డాక్టర్ పి భరత్ కుమార్, డాక్టర్ డి చిన్నబాబులు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే 80 నుంచి 100 శాతం మామూలు స్థితికి చేరడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి మహిళ ప్రతి మూడు నెలలకు ఒకసారి తమను తాము పరీక్షించుకోవడం ద్వారా ఏదైనా లమ్స్ ఉన్నట్టు గుర్తిస్తే డాక్టర్లను సంప్రదించాలని తెలిపారు. ఆడవారిలో సర్వికల్ క్యాన్సర్ ప్రమాదకరమైందని, అయితే దానిని తొలి దశలో గుర్తించడం ద్వారా సరియైన చికిత్స విధానంతో సమస్య నుంచి బయటపడవచ్చు అని తెలిపారు. హ్యూమన్ పాపిలో వైరస్‌కు సంబంధించి వ్యాక్సిన్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. క్యాన్సర్ పట్ల భయాన్ని వీడి అందరూ సరియైన చికిత్స పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత, స్ఫూర్తి లైన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ డాక్టర్ మామిడాల శ్రీనివాస్, జోన్ చైర్మెన్ సత్యానందం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయోధ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చివరిగింజ వరకు ధాన్యం కొనుగోళ్లు


- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులకు గురవకుండా చివరిగింజ వరకు ధాన్యం కొనుగోళ్లు చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యందు ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్యా, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ప్రవీన్, ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, ఏపీఎం నర్సయ్య, ఏఈఓ రేణుక శ్రీ, నిర్వహకులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్




నవ తెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముద్దాపూర్ గ్రామ శివారులో తెల్లవారుజామున అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న ఒక జేసీబీ, మూడు టిప్పర్లను సిద్దపేట జిల్లా టాస్క్ ఫోర్స్, కుకునూరు పల్లి పోలీసులు సీజ్ చేశారు. ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వి టిప్పర్‌లో నింపుకొని అక్రమ వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు కుకునూరు పల్లి పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన, నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఇసుక అక్రమ రవాణా చేసిన, పీడీఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే


- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగిల్లాపూర్, ముత్తన్నపేట, బెజ్జంకి క్రాస్ రోడ్, గుగ్గిళ్ల, తిమ్మాయ్యపల్లి, రేగులపల్లి, చీలాపూర్, పెరుకబండ, గుండారం, కల్లేపల్లి గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పీఏసీఎస్ చైర్మెన్ తన్నీరు శరత్ రావు, ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణతో కలిసి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అయా గ్రామాల 25 మంది బాధితులకు సుమారు రూ.5.23 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


గొర్రె పొట్టేలు చోరీకి పాల్పడిన దొంగలకు రిమాండ్



నవతెలంగాణ-రాయపోల్

గొర్రె పొట్టేలు చోరీకి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామానికి చెందిన మంత్రి శ్రీనివాస్ అనే గొర్రెల కాపరి గొర్రెలను మేపుకొని ప్రతిరోజు మాదిరిగానే ఈనెల 23 రాత్రి గొర్ల కొట్టంలో గొర్రెలను ఉంచారు. మరుసటి రోజున 24వ తేదీన తన గొర్రెలను చూసేసరికి వాటిలో గొర్రె పొట్టేలు కనిపించకపోవడంతో గొర్రె పొట్టేలు ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్ లో శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం గజ్వేల్- రామాయంపేట రోడ్డు మార్గంలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు యువకులు టీఎస్ 16 ఏడి 8051 హీరో హెూండా కంపెనీకి చెందిన హెచ్ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు గొర్రె పొట్టేలును మధ్యలో పెట్టుకొని రామాయంపేట వైపు ఆగమాగం వెళ్తున్నారు. వారిద్దరిని విచారించడం జరిగింది. విచారణలో శ్రీనివాస్ గొర్ల కొట్టం నుంచి దొంగతనంగా గొర్రె పొట్టేలును తీసుకెళ్లి అమ్ముకునేందుకు వెళ్తున్నామని తెలిపారు. మంత్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని గజ్వేల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారిని శిక్ష విధించి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఏఎస్ఐ సాయిలు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన ఆర్పీలు



నవతెలంగాణ-సిద్దిపేట: తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రోడ్డు రవాణా భవన నిర్మాణ శాఖ మంత్రి వెంకట్ రెడ్డిలను ఆర్పీలు కలిసి వినతి పత్రం అందించినట్లు తెలంగాణ మెప్మా ఆర్పీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంకణాల శ్రీమతి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ సంఘం గౌరవ అధ్యక్షులు రూప్ సింగ్, అధ్యక్షురాలు మానుకోట సునీతలతో కలిసి మంత్రులకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. 164 జీవో మార్చిడి, రూ.20 వేల వేతనం, ఇన్సూ రెన్స్, పీఆర్‌సీ, యూనిఫామ్, ఐడి కార్డ్స్, పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు హంస, నల్గొండ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన చోరీలో నిందితునికి రిమాండ్

- తొగుట సిఐ షేక్ లతీఫ్



నవతెలంగాణ-రాయపోల్

ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడిన ఇద్దరు నిందితుల్లో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తొగుట సీఐ లతీఫ్ తెలిపారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలం అనాజీపూర్ గ్రామానికి చెందిన కోనేరు యాదగిరి, మండల కేంద్రం రాయపోల్ గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి మద్యం తాగి జల్సాలకు అలవాటుపడి ద్విచక్ర వాహనాలను దొంగతనాలు చేయాలని నిర్ణయించ ుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం ఇద్దరు కలిసి హైదరాబాదులోని బాబూజీ నగర్ కాలనీలో రోడ్డు పక్కన ద్విచక్ర వాహనం స్ప్లెండర్ ను ఇద్దరు కలిసి తాళాలు పగలగొట్టి దొంగలించారు. ఆ వాహనాన్ని అనాజీపూర్ గ్రామానికి చెందిన జంగా పల్లి ఎల్లేష్‌కు రూ.16 వేలకు అమ్మాడు. మరికొన్ని రోజుల తర్వాత రాయపోల్ జీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతంలో నెంబర్ టీఎస్ 08 ఎఫ్ఫ్ డబ్ల్యూ 6049 గల స్కూటీ తాళాలు పగలగొట్టి దొంగలించారు. ఆ స్కూటీని అమ్మడానికి తరలిస్తుండగా రాయపోల్ గ్రామ శివారులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించడంతో వారి అదుపులోకి తీసుకొని విచారించగా వాహనాన్ని దొంగలించినట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు దేవయ్య, కృష్ణంరాజు, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-తొగుట: నేడు ఐకేపీ, మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని ఏపీఎం శ్రీనివాస్ ఒకప్రకటన ద్వారా తెలిపారు. శుక్రవారం ఒకప్రకటన ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం శనివారం ఉదయం లింగాపూర్, జప్తి లింగారెడ్డి పల్లి, వెంకట్రావుపేట, తుక్కాపూర్, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, గ్రామపెద్దలు, రైతులు, మహిళా సంఘ ప్రతినిధులు, హాజరు కావాలని కోరారు.

కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం మంచినీళ్ళ బండ, నందారం-కపూర్ నాయక్ తండా, ధర్మారం గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలనుసింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని, ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. దళారులకు ధాన్యానిచ్చి మోసపోవద్దని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బండి కుమార్, కౌన్సిలర్ వల్లపు రాజు, ఏపీఎం శ్రీనివాస్, సీసీ రాజు, కార్యదర్శులు అశోక్, తిరుపతి, ఏఈఓ శేఖర్, వివో అనూష, కాంగ్రెస్ నాయకులు సుగూర్తి బాలరాజు, బొమ్మ కనుకయ్య, అనిల్ కుమార్, అజ్మీర వీరన్న, పెరుక ఎలీష్, వంగపల్లి రాజు, పాషా, అజ్మీర మల్లేష్, మోహన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బర్ పేట-భూంపల్లి మండలం పోతారెడ్డి పేట గ్రామానికి చెందిన మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సాజిద్ చెల్లెలి వివాహానికి శుక్రవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-దుబ్బాక

ఈ నెల 28న సిద్దిపేటలోని వయోల గార్డెన్స్‌లో జరగబోవు ' ఉమ్మడి మెదక్ జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహాసభ' ను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పెర్క పర్శరాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు కోరారు. శుక్రవారం దుబ్బాకలో నియోజకవర్గ పరిధిలోని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులతో కలిసి మహాసభలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ ఉద్యమ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, మల్లిగారి యాదగిరి, నాయకులు శ్రీను ఇస్తారిగల్ల ఎల్లం, బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు చెక్కపల్లి రాజ మల్లయ్య, పలువురు పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన యోగేందర్

నవతెలంగాణ-రాయపోల్

ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ -19 క్రికెట్ జట్టుకు దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి యోగేందర్ ఎంపికైనట్లు కళాశాల ప్రధానోపాధ్యాయులు మధు శ్రీవాత్సవ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో జరిగిన అండర్ -19 క్రికెట్ టోర్నమెంటులో దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి జీర్కపల్లి యోగేందర్ ఎంపికైనట్లు తెలిపారు. క్రీడల్లో రాణిస్తూ కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఎంపికైనందుకు కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

మంత్రిని కలిసిన గాడి పల్లి రఘువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



మూసీ పునర్జీవనంపై అధ్యయనం చేయడానికి దక్షిణ కొరియాలోని సియోల్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి చేరుకున్న రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి పుష్పగుచ్ఛమిచ్చి ఘన సగతం పలికారు.

పోషక లోపం ఉన్న పిల్లలకు ప్రత్యేక సేవలు

నవతెలంగాణ-రామాయంపేట



పోషక లోపం ఉన్న చిన్నారులను అంగన్వాడీ సిబ్బంది గుర్తించి వారికి ప్రత్యేక సేవలు అందించాలని రామాయంపేట సిడిపిఓ స్వరూప సూచించారు. శుక్రవారం రామాయంపేట పట్టణంలో ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడి ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీస్కూల్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, చిన్నారుల పూర్తి వివరాలు ప్రతినెల నమోదు చేయాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, సిబ్బంది ఉన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నష్టం చేకూర్చే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు జి తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల సేకరణ సభ్యత్వ క్యాంపెన్లో భాగంగా మోతే, పోతిరెడ్డి పేట, తాళ్లపల్లి, నగరం, రామేశ్వరంపల్లి, చిన్న నిజాంపేట, చౌదర్పల్లి, ఎనగుర్తి, బొప్పాపూర్, భూంపల్లి ,ఖాజీపూర్, వీరారెడ్డిపల్లి, జంగపల్లి, రుద్రారం, బేగంపేట ,అల్మాస్పూర్, అక్బర్పేట, మాదన్నపేట తదితర పాఠశాలను సందర్శించి, సమస్యలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ,ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడలని, ఇవ్వాల్సిన ఐదు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని, 2023 జూలై నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు వెంటనే సమకూర్చాలని, హెల్త్ కార్డు లేకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఏడాది కాలం నుంచి జీపీఎఫ్ లోన్స్ , మెడికల్ బిల్స్, గ్రాడ్యుటి పెన్షన్ సంబంధించిన డబ్బులు అన్నిటి కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు రిటైర్డ్ కాగానే రావాల్సిన సౌలాభ్యాలు అన్నీ వెంటనే చెల్లించాలని, మూడేండ్ల బాండ్ లేదా ఆలస్యంగా డబ్బులు రిలీజ్ చేయడం మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారని, కుటుంబ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్ పేట భూంపల్లి మండల శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పెరుమాండ్ల శ్రీనివాస్, ముక్క పల్లి యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఏ నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శులు ర్యాకం మల్లేశం, గూడూరి శివాజీ, జిల్లా నాయకులు బాలక్రిష్ణ, బి.నరేష్, ఏ. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాలల మహా పాదయాత్రను విజవంతం చెయ్యండి

- దళితుల ఐక్యతతో రాజ్యాధికారం సాధించాలి
- తెలంగాణ మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి





నవతెలంగాణ- రాయపోల్

దళితులను విడదీసే రాజకీయ కుట్రలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని, దానికి తిప్పికొడుతూ దళితుల ఐక్యతతో రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో,దౌల్తాబాద్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర జాతీయ మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈనెల 25 న భద్రాచలంలో మొదలై 38 రోజులు 35 నియోజకవర్గాలు 16 జిల్లాలు 1000 కిలోమీటర్లు కొనసాగి హైదరాబాద్ లో ముగింపు సమావేశం డిసెంబర్ 1న రవీంద్రభారతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మాలలు, మాల అనుబంధ కులాలు ఉద్యోగులు, విద్యార్థులు మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి దళితుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి జీడిపల్లి లక్ష్మణ్, దౌల్తాబాద్ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు బండారు దేవేందర్, దౌల్తాబాద్ మండల గౌరవ అధ్యక్షులు శంభు లింగం, మండల అధ్యక్షులు బొల్లం రాజేష్, ఉపాధ్యక్షులు బైండ్ల నరేష్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు పరశు రాములు, సతీష్, విష్ణు, స్వామి, బాలకృష్ణ, కనకయ్య, లింగం, అజయ్, రాజు, నవీన్, పాల్గొన్నారు.

18 గేదెలు మృత్యువాత పడిన బాధితుడికి బాసటగా ఎమ్మెల్యే

మోడల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ ద్వారా రూ.16 లక్షల చెక్కు అందజేత



నవతెలంగాణ-జిన్నారం

కాలుష్య జలాలు తాగి 18 గేదెలు మృత్యువాత పడిన బాధితుడికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బాసటగా నిలిచారు. స్థానిక మోడ్రన్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులతో చర్చించి రూ.16 లక్షల నష్టపరిహారం చెక్కును బాధిత రైతుకు ఎమ్మెల్యే జీఎంఆర్ శుక్రవారం అంద´జేశారు. కిష్టాయపల్లి గ్రామానికి చెందిన బాశెట్టి సాయి కుమార్ అనే రైతుకు సంబంధించిన 18 బర్రెలు గతంలో పారిశ్రామిక కాలుష్య జలాలు తాగి మృత్యువాత పడ్డాయి. ఈ విషయమై గతంలోనే ఎమ్మెల్యేను బాధిత కుటుంబం కలిసి తమ గోడు వివరించారు. ఈ క్రమంలోనే పారిశ్రామిక యాజమాన్యాలు మోడల్ ఇండస్ట్రీస్ ఇండస్ట్రీస్ అసోసి యేషన్ ప్రతినిధులతో ఎమ్మెల్యే చర్చించి బాధిత కుటు ంబానికి సాయం అందించాలని ఆదేశించారు. ఈ క్రమం లోనే సాయికుమార్ కుటుంబానికి రూ.16 లక్షల చెక్కును మోడల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలుష్యకారక పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని పీసీబీ ఉన్నతాధికారులకు సూచించామన్నారు. ఈ కార్యక్ర మంలో గడ్డపోతారం మాజీ సర్పంచ్‌లు పులిగిల్ల ప్రకాశం చారి, నీరుడి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బాశెట్టిగారి రాజు, నాయకులు వెంకటేష్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రతినిధి ప్రతినిధి మూర్తి పాల్గొన్నారు.

ఇంటి పన్నులు తగ్గించాలి

నవతెలంగాణ-రామయంపేట



రామాయపేట మున్సి పాలిటీ పరిధిలో ఇంటి పనులు తగ్గించాలని బిజెపి సీనియర్ నాయకులు జే శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విషయమై శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో అధిక జనాభా పేద మధ్యతరగతి వాళ్ళు ఉన్నారని, నూతనంగా మున్సిపాలిటీగా ఏర్పడ్డ రామాయంపేట లో పెరిగిన ఇంటి పన్నులు వారికి భారంగా మారాయన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఇంటి పన్నులు తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

-దౌల్తాబాద్ ఏపీఎం యాదగిరి

నవతెలంగాణ-రాయపోల్

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని దౌల్తాబాద్ ఐకేపీ ఏపీఎం యాదగిరి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం తిరుమలపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కావున రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఐకేపీ కేంద్రాలను రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన సీఎలకు సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు బండారు దేవేందర్, మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు, బీజేపీ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ఏఈఓ సుధా, పంచాయతీ కార్యదర్శి నరేష్, వివిధ పార్టీల నాయకులు లాలు, మల్లేశం, ఆంజనేయులు, వీవోఏ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ లోని 12వ వార్డు హైదర్ గూడలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా 12వ వార్డులోని డ్రైనేజీ సమస్యను మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించడంతో సమస్య పరిష్కారమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు

నవతెలంగాణ- గజ్వేల్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జంతు శాస్త్ర విభాగం సమక్షంలో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహిం చారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమలా క్రిస్టియాన అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నాగ మున్నయ్య, కళాశాల సీపీడీసీ మెంబర్ డాక్టర్ శైలజ,డాక్టర్ నాగ మున్నయ్య మాట్లాడుతూ క్యాన్సర్ అంటే ఒకప్పుడు భయం ఉండేది ఇప్పుడు అది మహమ్మారి కాదు దాని పూర్తిగా జయించవచ్చు అన్నారు. ప్రతి వ్యక్తిలో క్యాన్సర్ కణాలు ఉంటాయి. ముందు జాగ్రత్తతో పరీక్షలు చేయించుకొని జాగ్రత్త పడినప్పుడే దాని జయిస్తామన్నారు. ఈ సందర్భంలో డాక్టర్ శైలజ కళాశాలకు 50వేల విలువగల వాటర్ ఫ్రీజర్ ను కళాశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, ఐక్యుఏసి కోఆర్డినేటర్ మహేంద్రవాడ లక్ష్మి , అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి జయరాజు, ఆంగ్లో ఉపాధ్యాయురాలు శోభా రాణి, శ్రీధర్, రమేష్, శ్యామ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పరమేశ్వర చారి, మల్లేశం గౌడ్, దొంతుల సత్యనారాయణ, సునీత రెడ్డి విజయ భాస్కర్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై తహసీల్దార్ సమీక్ష

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ షేక్ కరీం వరి కొనుగోలుపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా షేక్ కరీం మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. సరైన తేమ శాతం వచ్చిన వడ్లను కాంటా వేయాలని, తూకం వేసిన వడ్లను రైస్ మిల్లర్లకు వెంటనే పంపించే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.రైతులను సహకరించే విధంగా వసతులు కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపిడిఓ ఆనంద్, ఐకేపీ ఏ.పి.ఎం అశోక్, సీసీ లు, పీఏసీఎస్, ఎఫ్.పీ.సీ కొనుగోలు కేంద్రాల సిబ్బంది, ఇంచార్జీ లు పాల్గొన్నారు.